ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M 1118 Vol. 35 No. 46 TUESDAY 18th MAY 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

నైజాంసరిహద్దులలో భయావహస్థితి

రజాకార్ల అత్యాచారాలను అరికట్టడానికి భారతప్రభుత్వనిర్ణయం

విషమపరిస్థితిపై సంస్థానప్రభుత్వానికి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 16: హైదరాబాదు సంస్థానమునకు జెందిన రజాకార్లు సరిహద్దున గావించుచున్న అత్యాచారములు భయావహమగునంతగా పెరిగిపోవుట గాంచి యిచ్చటి అధికారవర్గములవారు అపరిమితమైన ఆందోళన వెల్లడించుచున్నారు. ఈ విషమ పరిస్థితిని భారత ప్రభుత్వమువారు నిజాం ప్రభుత్వం దృష్టికి తీసికొని వచ్చిరి. సరిహద్దు ప్రాంతములలో నివసించు అధినివేశ పౌరుల ధన, ప్రాణములకు విశేషనష్టము కలిగించుచున్న ఈ అత్యాచారములను యిక ముందు సాగనివ్వరని విశ్వసింప బడుచున్నది.

కొన్ని మాసములక్రిందట దాదాపు 50 వేలుగానున్న ఈ రజాకార్లసంస్థ సంఖ్య క్రమక్రమముగా ఒక లక్షకు పెరుగుట నిజాంప్రభుత్వమువారు ఆసంస్థయెడల చూపుచున్న ఆదరాభిమానములను సూచించుచున్నదని చెప్పుచున్నారు. ఈసంస్థలో చేరువారు యితర ప్రతిజ్ఞలతో బాటు డక్కనునందలి ముస్లిమ్‌రాజ్య ఆధిపత్యమును నిలుపబెట్టుటకు ఆఖరువరకుపోరాడు ప్రతిజ్ఞ కైకొనుచున్నారని చెప్పుచున్నారు. రజాకార్ల సంస్థ భాసిస్టుసంస్థ. ఈ సంస్థను రద్దుచేయవలెనని ఇండియా ప్రభుత్వమువారు నిజాంప్రభుత్వమువారిని నిరంతరముగా ఒత్తిడి చేయుచుండిరి. ప్రజాస్వామ్య పద్ధతులనుసరించి రాజ్యాంగ సంస్కరణలను ప్రవేశపెట్టుటకు సంస్థాన ప్రభుత్వమును అంగీకరించేయెడల ఈసంస్థ అవలంబింపవలసిన 'కార్యాచరణపద్ధతి' ఈసంస్థ భాసిస్టు స్వరూపమును సూచిస్తమ చేయుచున్నది. ఈపద్ధతి ఈక్రింది విధముగా నున్నదని తెలియుచున్నది: ప్రజాప్రతినిధి పరిషత్తునకును నెలకొల్ప నిజాం అంగీకరింపగానే యిప్పుడు ప్రభుత్వమునకు అధారభూతముగానున్న రజాకార్లు ప్రభుత్వమునకు ప్రతిగా మరియొక ప్రభుత్వము నేర్పరి చెదరు. ఈప్రభుత్వము సంస్థాన కాంగ్రెసువాదులన్నదరిని, కమ్యూ

(3-వ పేజీ చూడుడు)

యు.పి. విద్యామంత్రికి 5 అణాల జరిమానా!

ఉపన్యాసంలో ఇంగ్లీషు మాటలు వాడిన ఫలితం

కాశీ, మే 16: నాగరీ ప్రచారిణీ సభ అధ్యక్షుడు, యు. పి. రాష్ట్రవిద్యాశాఖమంత్రిఅయిన సంపూర్ణానంద సభ వార్షికోత్సవములో ఉపన్యాసమిచ్చుచు ఇంగ్లీషు మాటలు వాడినందుకు నిన్న 5 అణాలు జరిమానా చెల్లించుకోవలసివచ్చెను. పరభాషాపదములను సభాకార్యక్రమములో వాడరాదని మాటకు అణా జరిమానాతో సభవారు ఈమధ్య నిషేధించిరి.

"చిల్లర సమస్యలకు ఇది సమయం కాదు"

బరోడా, మే 16: "సోషలిస్టులు, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వీరిలో ఎవరికో ఒకరినే వరింపవలసివచ్చినప్పుడు మనము కాంగ్రెస్‌నే వరింపవలెను" అని అఖిలభారత సంస్థాన హిందూమహాసభ అధ్యక్షుడు పండిత్ ఆనందప్రియ, రాజపుత్ర హిందూసభ అధ్యక్షుడు చండీకారణ్ శారదా సీనియర్ సంయుక్త ప్రకటన చేసిరి

"నెహ్రూ ప్రభుత్వము హైదరాబాదు, కాశ్మీరుసమస్యలతో ఇబ్బందిపడుచున్న ఈ సమయములో మనము మన చిల్లర కోరికలు నన్నిటిని విడిచి ప్రభుత్వమునకు సహకరించవలెను. మహాసభకు రాజకీయములలో ప్రసక్తికూడదని తీర్మానింపబడినది గనుక మహాసభ ఇకనుండీ రాజకీయపార్టీగా మనజాలదు" అని వారి ప్రకటన సారాంశము.

దూరచర్యా ఆర్థిక సభ

డచ్చి ఆహ్వానానికి రిపబ్లికన తిరస్కృతి

బటేవియా, మే 15: వచ్చేనెల ఉదయమండలములో జరుగబోవుచున్న దూరప్రాచ్య ఆర్థిక సంఘసమావేశమునకు డచ్చి ప్రతినిధివర్గములోచేరి రావలసినదని డచ్చివారు చేసిన ఆహ్వానమును రిపబ్లికన్ ప్రభుత్వము తిరస్కరించినది. ఆర్థిక సంఘము తమ్ము వేరే ప్రత్యేకముగా ఆహ్వానింపవలెనని రిపబ్లికనులు ఆశించుచున్నారు.

యూదురాజధానికి 40 మైళ్లలో ఈజిప్టు సేన

పాలస్తీనాపై ఈజిప్టు దురాక్రమణ: భద్రతామండలికి యూదులవిజ్ఞప్తి

అరబ్ దండయాత్రను గురించి అగ్రరాజ్యాల రహస్య సమాలోచన?

లేక్‌సక్సెస్, మే 17: పాలస్తీనా వ్యవహారములో ఈజిప్టు ప్రమేయమును అరికట్టవలసినదిగా కోరుచూ ఈ రాత్రి ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి, స్వతంత్ర యూదురాజ్యము ఇస్రాయిల్ నేడు విజ్ఞప్తి చేసినది. తమ రాజ్యమును గుర్తించవలసినదిగా, ఐక్యరాజ్యసమితిలోని 58 రాజ్యములకు యూదు ప్రభుత్వము దరఖాస్తు పెట్టుకొనుచున్నదని, యిటువంటి దరఖాస్తు యీవరకే బ్రిటన్‌కు పంపబడినదని యూదు ప్రభుత్వ విదేశాంగమంత్రి మోషే షెర్కల్ నేటిరాత్రి విజ్ఞప్తి చేసెను.

పాలస్తీనా విషయంలో ఈజిప్టు ప్రమేయమును అరికట్టవలసినదిగా కోరుచూ, యూదుప్రభుత్వము భద్రతామండలికి పంపిన విజ్ఞప్తి తంతిరూపమున, మండలి అధ్యక్షునికి పంపబడింది.

దక్షిణ పాలస్తీనా యూదు నివాసప్రాంతములపై ఈజిప్టుసేనల దాడులు, రాజధానీ నగరముపై ఈజిప్షియన్ విమానములదాడులు మున్నగు సవన్నీ యీ తంతిలో పేర్కొనబడినట్లు తెలియుచున్నది.

భద్రతామండలి తిరిగి యీరోజు సాయంత్రం 7.30 గంటలకు (గ్రీనిచ్ కాలమానం) సమావేశ మగుచున్నది. నూత్న స్వతంత్ర యూదురాజ్యమైన ఇస్రాయిల్‌పై అరబ్ దండయాత్రలనుగురించి చర్చించుటకుగాను, సమితి ప్రణాళిక 105 ప నిబంధనప్రకారము, అగ్రరాజ్యాలైదింటి సమావేశమును భద్రతామండలి యేర్పాటు చేయవచ్చునని తెలియుచున్నది. అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణకుగాను, అగ్రరాజ్యాలైదు పరస్పరం సమాలోచించుకొని, సంయుక్తచర్యల నవలంబించగలఅవకాశం యీ నిబంధనలోనున్నది. అగ్రరాజ్య సమావేశమును యేర్పాటు చేయవలసినదిగా కొలంబియా ప్రతినిధి అల్బర్టో రోథ్‌ఖేజ్ సూచించెనట.

భద్రతామండలి సమావేశమగుటకు పూర్వమే అగ్రరాజ్య పంచకము, రహస్యముగా సమావేశమై, పాలస్తీనా వివాద పరిష్కరణకు ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిగా యెవరిని నియోగించవలెనను విషయమును చర్చించును.

స్వీడిష్‌రాజు మేనల్లుడు కౌంట్ ఫోల్ బెర్నాడోట్టే, గాని లేక హరోల్డ్ ఇవాన్స్ (ఫిల్డల్ఫియా) గాని యీ మధ్యవర్తిగా నియోగింపవచ్చునని యీరోజు ప్రచురితమైన వార్తలనుబట్టి తెలియుచున్నది.

సిరియా సంజాయిషీ

పాలస్తీనాలో సిరియా యెందుకు జోక్యము కల్పించుకొనినదీ వివరించుమని సిరియా ప్రధాని జమాల్ మార్దన్‌జే, డమాస్కస్‌లోనున్న విదేశ రాయబారులందరికీ, సంజాయిషీ పత్రములను, యీరోజు అరబ్ లీగ్ రాజకీయసంఘ సమావేశానంతరము, పంపెను.

పాలస్తీనాలో శాంతిభద్రతల నెలకొల్పవలెనను ఆకాంక్షలోనే 7 అరబ్‌రాజ్యములు సైనికచర్యలకు పూనుకొనవలసి వచ్చెనని ఇట్లు శాంతిభద్రతల పునరుద్ధరణ జరిగినగాని పాలస్తీనా యానిటరీరాజ్యముగా యేర్పాటుకాదని, యీ విధముగా యేర్పాటైన రాజ్యములో, పౌరులందరికీ

(3-వ పేజీ చూడుడు)

సిరియా, ఇరాక్, లెబనాన్ సేనల పురోగమనం

టెల్‌ఎవీవ్‌పై అరబ్‌విమానాలదాడి: యూదుల భీషణ ప్రతిఘటన

టెల్‌అవీవ్, మే 16: ఈజిప్టు, ఇరాన్, సిరియా లెబనాన్ ట్రాన్స్‌జోర్డాన్ మొదలగు ఐదు అరబ్‌రాజ్యముల సైన్యములు ఒక్కుమ్మడిగా మూడు దిక్కులనుండి పాలస్తీనాలో త్వరితగతి పురోగమించుచుండగా, యూదు రాజధాని అయిన టెల్‌అవీవ్ ఈరోజుగూడా నాలుగు పర్యాయములు అరబ్‌విమానముల భీషణ దాడికి గురియైనది. నిన్న గజాను ఆక్రమించుకొనిన ఈజిప్షియన్ సేనలు, గజాను తాత్కాలిక సైనికకేంద్రముగా పెట్టుకొని ఈశాన్య దిశగా పురోగమించుచూ, టెల్‌అవీవ్‌కు 40 మైళ్ల దూరములోకి వచ్చినవని, అక్కడ యూదుసైన్యములు ఎదుర్కొనినవని అనధికార వార్తలనుబట్టి తెలియుచున్నది.

ఈజిప్షియన్ సేనలు, యూదుసేనలతో ప్రత్యక్షముగా తలపడుటకు యిదే ప్రథమమని, భీషణమైన శతఘ్ని కాల్పులు చాటుగా ఈజిప్షియన్ సేనలు పురోగమించుచున్నవని యీ వార్తలవల్ల తెలియుచున్నది. ఇరాక్ సేనలు విమానదళంతోడ్పాటుతో జోర్డాన్ నదిని దాటి యూదర్‌బర్గ్ విద్యుత్కేంద్రములను ఆక్రమించుకొన్నవని ఇరాక్ రక్షణశాఖ మంత్రి యీరోజు ప్రకటించెను.

లెబనాన్ సైన్యములలో కలసి ఉత్తర భాగములలో దండయాత్ర సాగించుచున్న తమ సైన్యములు గెలిలీకి దక్షిణముగా పూర్వము బ్రిటిష్ ఆధీనములోనున్న సైనికకేంద్రమును ఆక్రమించినవని సిరియాప్రభుత్వము నేడు ప్రకటించినది. లెబనీన్ తూర్పు సరిహద్దున మాలికియా రంగములో నిన్న జరిగిన పోరాటమందు 200 మంది అరబ్ సైనికులను హతమార్చితిమని యూదుసైనిక కార్యాలయము నేడు ప్రకటించినది.

టెల్ అవీవ్‌పై విమానదాడులు

యూదు రాజధానియైన టెల్ అవీవ్‌పై ఈజిప్టు విమానములు యీరోజు నాల్గు పర్యాయములు దాడిచేసినవి. అనగా రెండు రోజులలోను 8 పర్యాయములు టెల్ అవీవ్ నగరము విమానదాడులకు గురియైనదన్నమాట. టెల్ అవీవ్ రేవుపై ఈజిప్టు విమానములు క్రిందుగా ఎగిరివచ్చి దాడిచేసినవి. మొదటి దాడివల్ల హార్బర్ ప్రాంతమునకు చాలా నష్టము వాటిల్లినదని కైరోనుండి ఈజిప్టు రక్షణశాఖా కార్యాలయము కడచిన రాత్రి ప్రకటించినది. ఈ ప్రకటనలో యీ వివరములు పేర్కొనబడినవి.

"టెల్ అవీవ్‌కు కొలుపలగా కొన్ని మైళ్ల దూరములోనున్న పెటాహిక్వా విమానాశ్రయముపై ఈజిప్టు విమానములు దాడిచేసి, విమానాశ్రయమును పనికిరాకుండా చేసినవి. ఎలా అకీర్ విమానాశ్రయంపై దాడిచేసిన సందర్భమున నేలమీద ఉన్న 2 విమానములు నాశనముచేయబడెను. టెల్ అవీవ్‌పై ఈజిప్షియన్ విమానములు దాడి చేసి హార్బర్ ప్రాంతమునకు చాలానష్టముకలిగించినవి. రెండవసారి దాడి సందర్భమున రెండు సస్సయి గిడ్డంగులపైన, మూడవదాడి సందర్భమున 4 గిడ్డంగులపై నా రెబ్బతీయ సంజరిగినది. గజా, బీర్‌షా నాలకు మధ్యగా ఉన్న యూదునివాస ప్రాంతంపైగూడ ఈజిప్షియన్ విమానములు దాడిచేసినవి" టెల్ అవీవ్ నగరముపై లెమ విమానములు 8 పర్యాయములే దాడిచేసినవని, అన్ని విమానములు సురక్షితముగా తిరిగి వచ్చినవని ఈజిప్టు ప్రభుత్వము ప్రకటించెను. కాని నగరముపై 4 పర్యాయములు దాడిజరిగినదని, ఈజిప్షియన్ విమానములు 2 కూలిపోయి ఉండవచ్చునని హగానా (యూదుసైనిక కార్యాలయము) ప్రకటించెను. ఈ 4 దాడులలో మొదటి పర్యాయముదాడి చేయుటకై వచ్చిన విమానములను, విమాన విధ్వంసక శీరంగులప్రయోగముతో యూదులు తరిమివేసిరి. రెండవ దాడిలో కొన్ని బాంబులు వేయబడినవి. 5 నేల అడుగుల యెత్తున యెగురుచున్న విమానములకు, యూదువిమాన విధ్వంసక శతఘ్నులజవానవి. బిచ్చి ఈ విమానదాడులకునగరంయేమీ చలించుటలేదు. అరబ్ విమానములదాడులు, యూదు శతఘ్నుల ప్రతిఘటనవీ టన్నింటిని నగరములోని యూదులు ఇంజల్లపై కప్పులకు ఎక్కి చూచుచున్నారట.

అరబ్ సైన్యాల పురోగమనం

చరిత్ర ప్రసిద్ధిబడసిన, అరబ్ నగరముగాజాను ఈజిప్షియన్ సేనలు ఆక్రమించినట్లు, ఈజిప్షియన్ ప్రధాని నక్రాషీ పాషా కడచిన రాత్రి ప్రకటించెను. గాజా నగరమును ఆక్రమించుకొనుటతో ఈజిప్టు సరిహద్దునుండి టెల్ అవీవ్‌కు గల మార్గంలో నాలుగింట ఒకవంతు గడచినట్లే. గాజాను తాత్కాలిక సైనిక కేంద్రముగా పెట్టుకొని ఈజిప్షియన్ సేనలు ఈశాన్య దిశగా పురోగమించుచూ, టెల్ అవీవ్ నగరమునకు దక్షిణముగా 40 మైళ్ల దూరములోకి వచ్చినవని, అనట యూదు సైన్యములు ఎదిరించి పోరాటము సాగించుచున్నవని అనధికార వార్తలనుబట్టి తెలియుచున్నది.

(2-వ పేజీ చూడుడు)

నైజాంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడడం కల్లఅని కాశింరజ్వీ

ఆర్థిక దిగ్బంధం ప్రయోగిస్తే సంస్థానం కూడా ప్రతీకారం చేయగలదని ప్రలాపం

(స్వకీయవిలేఖరు)

హైదరాబాదు, మే 15: "ముస్లింలు రాజకీయ స్వాతంత్ర్యమును సాధించుకొన్నారు; అల్లా కృపవలన ఈ స్వాతంత్ర్యము చిరస్థాయిగా నిలువగలదు! మన స్వేచ్ఛా స్వాతంత్ర్యములను అపహరించుట ఇండియా ప్రభుత్వము తరముకాదు. హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పుట ఎన్నటికీ సంభవముకాదని ఘంటాపథముగా చెప్పుచున్నాను.

ఇండియా ప్రభుత్వము హైదరాబాదును ఆర్థికముగా దిగ్బంధము చేసిన యెడల, హైదరాబాదు చేతులు ముడుచుకొని కూర్చుండజాలదు. ప్రతీకార చర్యలకు దిగుటయే అనివార్యమైనచో, దాక్షిణాత్య బ్రాహ్మణులకు జీవనాధారమైన అన్నిరకముల పప్పుధాన్యముల సరఫరాను ఈ సంస్థానము నిలిపివేయగలదు." అని ముస్లిమ్ అధ్యక్షుడైన కాశింరజ్వీ "కాయిదే మిలత్" ఉత్సవ సందర్భమున ముషీరాబాదులో జరిగిన ఒక సమావేశమందు ఉపన్యసించుచు చెప్పెను.

కౌండ్ టేబుల్ సమావేశము జరపవలెనన్న ప్రతిపాదనకు తాను సుతరామూ అంగీకరించనని కాశింరజ్వీ విస్పష్టపరచెను. "ఇండియా యూనియన్ తమకేకో బరగ పెట్టునని భావించుచున్న వారందరు చాలా భ్రమపడుచున్నారని నేను చెప్పక తప్పదు."

సంస్థాన కాంగ్రెసువారు సమస్యా పరిష్కారమునకై రాయబారములు ప్రారంభించి దులిచినట్లయితే, ముందుగా వారు ఇండియా యూనియన్‌నూ పూర్తిగా మరచిపోవలెను; సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించవలెనన్న రాకంటిపాటను వాడడంకూడా విరమించుకోవలెను, అని కాశింరజ్వీ నొక్కి చెప్పెను.

"సరిహద్దున జరుగుచున్న సంఘటనలకు నెహ్రూయే బాధ్యులనిపించవలసిఉన్నది. ఈ అకార్యములన్నీ నెహ్రూ కళ్లముందర నెహ్రూ అనుమతితోనే సాగించబడు

(3-వ పేజీ చూచుచు)

గ్రీసు గోరిల్లాలపై యుద్ధం

ఏథెన్సు, మే 17: గ్రీసు ద్వీపకల్పపు దక్షిణభాగమైన పెలోపొనీస్‌లో గోరిల్లాలపై ప్రభుత్వసేనలు తీవ్రమైన ముట్టడిని జరుపుచున్నవని ప్రభుత్వప్రకటన ఒకటి గతరాత్రి తెలిపినది. ఈ రంగములో ఒక జాతీయదళము గోరిల్లాల పనుకపొట్టు పోరాటములో చిక్కినందున 5 గురు మరణించిరి. 11 గురిజాడ తెలియుటలేదు.

దేశభాషలోనే సర్కార్ వ్యవహారాలు: ఆరునెలల్లో రాష్ట్రమంతటా అమలు

మధుర మునిసిపాలిటీ సన్మానంలో కళా వెంకట్రావుగారి ప్రకటన

మధుర, మే 16: మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి కళా వెంకట్రావుగారికిని విద్యాశాఖామంత్రి అవినాశిలింగం చెట్టిగారికిని నేటి సాయంకాలము మధుర మ్యునిసిపాలిటీవారు సన్మాన పత్రమును సమర్పించిరి.

ఈ సన్మాన పత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు కళా వెంకట్రావుగారిట్లు చెప్పిరి.

జమీందారీలను రద్దుచేయవలెననియు ప్రభుత్వమునకును పైతులకును మధ్యస్థపు వాహములు ఉండరాదనియు కాంగ్రెసు మహాసభ 1946 సం॥లోను ఎన్నికల సందర్భమున ప్రకటించియుండిన ప్రణాళికయందు తన సంకల్పమును కల్లజేసెను. కనుక, యీ జమీందారీల రద్దుబిల్లుకు కాంగ్రెసు మహాసభనే ప్రశంసించవలెను గాని నన్ను ప్రశంసించవలసిన పనిలేదు. జమీందారీ గ్రామాలలోని పైతులను ఉద్ధరించవలసి యున్నది. వారికి జరుగుచున్న అక్రమములను తొలగింపవలెను. భూమిశిస్తుల పద్ధతిని మార్చివేయవలెను. తక్కువ భూమికలవారికి తక్కువ శిస్తున్నూ ఎక్కువ భూమిగలవారికి ఎక్కువ శిస్తున్నూ ఉండులాగున ఆరోహణ క్రమములో శిస్తురేట్లు ఉండవలెను.

ఆంధ్రులు ఇతర రాష్ట్రవాసులమీద ద్వేషంచేత ఆంధ్రరాష్ట్రము కావలెనని కోరుటలేదు. భాషాప్రయుక్త రాష్ట్రము ఏర్పడినయెడల, ఆంధ్రభాషలోనే వ్యవహారములన్నియు జరుగును. కనుక, ప్రతివాడును తన భాషలోనే తాను సర్కారుకు స్వయంగా విన్నవించుకో వచ్చును.

తిరుచునాపల్లి జిల్లాలోను తూర్పుగోదావరి జిల్లాలోను ప్రాంతీయభాషలలోనే ప్రభుత్వ వ్యవహారములను నిర్వహించుటకు ప్రారంభప్రయత్నముగా సాగింపబడినది. ఈ ప్రయత్నము సక్రమముగా సాగునని ఆశించుచున్నాను. ఇతర జిల్లాలకు కూడా ఆరుమాసములలో యీ పద్ధతియే వర్తింపజేయబడును.

ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకింపబడినప్పటికి, తమిళసోదరులతో ఏర్పడిన చిరకాల మైత్రిని ఆంధ్రులు మరువజాలరు. మేము మధురకు వచ్చినప్పుడు మీనాక్షి ఆలయమును, తిరుమల నాయకుని రాజమందిరమును విధిగా సందర్శించెదము నా చేతులతో యీ శిల్పకళ్పనకు కారణభూతులనెడి ఆనందసుఖాలతో సందర్శించెదము.

అవినాశిలింగం చెట్టిగారు మన సన్మాన పత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు యిట్లు చెప్పిరి.

ఈ రాష్ట్రములోని ప్రాథమిక విద్యాభివృద్ధికి రాష్ట్రీయ ప్రభుత్వము సాలీనా రూ 2 కోట్లు ఖర్చు చేయుచున్నది. ఎలిమెంటరీ స్కూళ్ళ భవనములను నిర్మించుటకై పల్లెటూరున నిర్మాణార్థము రూ 50 లక్షలు అప్పు తీసికొనదలంచియున్నది. గత 3 సం॥లలోను యీ రాష్ట్రమందు 800 కొత్త హైస్కూళ్లు 30 కొత్త కాలేజీలు ఏర్పాటు చేయబడెను. 3 ఇంజనీరింగు కాలేజీలు కొత్తగా ఏర్పాటు చేయబడెను. పారిశ్రామికశిక్షణవిద్యాలయములతోమ్మిది కొత్తగా యేర్పాటు చేయబడెను.

గవర్నర్ జనరల్ ఆహ్వానానికి నిజాం నవాబు సమాధానం

కాంప్‌బెల్ జాన్‌సన్‌కు అందిన సూచన: నవాబుతో సంప్రతింపులు

నల్గొండ జిల్లా స్థితిగతులను స్వయంగా పరిశీలించడానికి మౌంట్‌బాటెన్ దూత నిర్ణయం

హైదరాబాదు, మే 16: ఇండియా గవర్నరు జనరలు లార్డు మౌంట్‌బాటెన్ పనుపున వచ్చిన ప్రత్యేకదూత కాంప్‌బెల్ జాన్సన్ నేడు నైజాంను దర్శనము చేసుకొనెను; జాన్సన్‌గారు నైజాంను రేపు కూడ తిరిగిఒకసారి సందర్శింతురని తెలియుచున్నది. కాంప్‌బెల్ జాన్సన్ ఢిల్లీకి ఎప్పుడు తిరిగి ప్రయాణమై వెళ్లేది ఇంకనూ నిర్ణయము కాలేదు.

లార్డుమౌంట్‌బాటన్ తనచేతికిచ్చి పంపిన ఒకలేఖను జాన్సనుగారు నిన్నటి సమావేశములోనే నైజాంకు సమర్పించిరి. ఎలాగైనను ఒకసారి ఢిల్లీకివచ్చి తనను జరూరుగా కలుసుకొనవలసినదని లార్డుమౌంట్‌బాటెన్ నైజాంను ఈ లేఖలో మరల ఆహ్వానించెనని విశ్వాసనీయవర్గములద్వారా తెలియుచున్నది. కాంప్‌బెల్ జాన్సన్ నైజాంతో నిన్న జరిపిన సమావేశము దాదాపు ఒకగంటసేపు పట్టెను. లార్డుమౌంట్‌బాటెన్ పంపిన లేఖకు నైజాంగారి ప్రత్యుత్తరముకూడ జాన్సన్ కవుడే అందజేసినని తెలియుచున్నది. అయితే ఈ ప్రత్యుత్తరములో ఏమున్నదో ఇంకా బైటపడలేదు.

సంస్థానకాంగ్రెసు నాయకులు, కాశీనాథ్‌రావ్ వైద్యలక్ష్మీనివాస్ గవేరివాల్ ప్రభృతులు ఇంకా మరికొందరు రాజకీయ నాయకులు కాంప్‌బెల్ జాన్సన్‌ను కలుసుకొందురని తెలియుచున్నది. జాన్సన్‌గారు కమ్యూనిస్టు విధ్వంసక చర్యలకు గురియగుచున్న నల్గొండ జిల్లాను సందర్శించవత్తురని తెలియుచున్నది. హైదరాబాదునుండి రేపుప్రొద్దున్నే విమానమునమీద నల్గొండుబిల్లాకు బయలుదేరి వెళ్లి అక్కడనుంచి సాయంత్రమునకల్లా తిరిగివచ్చెదరు.

హైదరాబాదు ప్రధానమంత్రి అయిన మీర్ లాయిక్ అలీగారు జాన్సన్‌కు నేటి రాత్రి సామంజిలోవిందొసంగిరి. నైజాం ప్రభుత్వమంత్రులు, ఉన్నత ఉద్యోగులు, కొందరు స్థానికనాయకులు విందుకు హాజరైనారు. హైదరాబాదు స్థితిగతులగూర్చి ప్రత్యక్షముగా తెలుసుకొనుటకు జాన్సన్‌గారు ప్రయత్నించుచున్నారు.

ఆయన లోగడనే కొందరు స్థానిక నాయకులను కలుసుకొని సంగతిసందర్భములు విచారించిరి. రేపు సాయంత్రము నల్గొండజిల్లానుండి హైదరాబాదుకు తిరిగివచ్చిన తరువాత సంస్థానములోని వివిధపక్షముల నాయకులను కలుసుకొని

(2-వ పేజీ చూడుడు)

రావలెను

సోంపేట (విశాఖజిల్లా)లో మహాంధ్ర దైనిక, సచిత్ర వారప, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యాయవంతులు కావలెను. విదేశములకు, మేనేజరు ఆంధ్రపత్రిక, మద్రాసుకు వ్రాయుడు.

మేనేజరు.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ వైశాఖ శు॥ దశమి
1948 సం॥ మే 18 మంగళవారం
సం॥ దశమి ప॥ 12-50 ఉ॥ భ॥ రా॥ 10-53 వర్జ్యం ఉ॥ 6-58 ల 8-29 మ.
శు॥ ఏకాదశి మే 19 బుధవారం
బు॥ ఏకాదశి ప॥ 10-53 హ్వ॥ రా॥ 9-48 వర్జ్యం ఉ॥ 6-55 ల 8-26 మ.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ వైశాఖ శు॥ దశమి
మంగళవారం

విదేశాలలో వున్న భారతీయులు

భారత దేశము స్వాతంత్ర్యమును పొందిన అనంతరము గాని ఖండాంతరము లందలి భారతీయుల స్థితి చక్కబడదని, వారి కాయా దేశములందు గౌరవము కలుగదని భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు ఇంతవరకు దక్షిణాఫ్రికా, కెన్యా, తూర్పు ఆఫ్రికా, మలయా, సింహళ, బర్మా దేశము లందలి భారతీయుల నోదార్చుచు వచ్చిరి. భారతదేశము స్వాతంత్ర్యము పొందిన అనంతరము, అధివేశ ప్రభుత్వము అనేక ఆంతరంగిక, క్లిష్ట సమస్యల నెదుర్కొనవలసి వచ్చినప్పటికిని విదేశములందలి భారతీయులవిషయమై విచారింపక పోలేదు. దక్షిణాఫ్రికా యందలి భారతీయుల యెడల యూనియను ప్రభుత్వము అనుసరించుచుండిన వివక్షతగల విధానమునుపై భారతప్రభుత్వము ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేసెను. యూనియను ప్రభుత్వముతో ఈ సమస్యా పరిష్కారమునకు సమాలోచనలు జరుపప్రయత్నించెను. కాని స్మట్సు మార్షల్ స్మట్స్ ఐక్యరాజ్యసమితి యాదేశమును అలక్ష్యము చేసెను. భారత ప్రభుత్వ ఆహ్వానమును తిరస్కరించెను. భారత ప్రభుత్వము ఆర్థికాంక్షలను ప్రయోగించి, రాజ్యాంగ సంబంధములను తెగతెంపులు చేసుకొనుట వినా చేయతగినది లేకుండెను. ఈ చెంటిని అమలుచేసినప్పటికిని దక్షిణాఫ్రికా ప్రభుత్వము దారికి రాలేదు.

బర్మా, సింహళము లందలి భారతీయులస్థితి, దక్షిణాఫ్రికా భారతీయుల స్థితి అంత అధ్వాన్నముగ లేకున్నను, ఆయా ప్రభుత్వములు తమదేశమందలి భారతీయులకు సామాన్య హక్కులను కూడ ప్రసాదించుట లేదు. ఆసియాయందలి వివిధ దేశములలో భారతీయుల స్థితి ఇంచుమించు ఒకే విధముగ నున్నది. అందుకు కారణములును ఒక్కటే. దక్షిణాఫ్రికాలోవలెనే ఈ దేశములందును యూరపియన్ సామ్రాజ్యవాదులు, వర్తకులు లాభములు పొందుటకు నక్కి, పురిగొల్పిన సాగుభూములు సంపాదించి, అచట భారీఎత్తున వ్యవసాయము చేయుంచుటకు భారతదేశమునుండి వ్యవసాయ కూలీలను తీసుకొని వెళ్లిరి. రెండు మూడు పురుషాంతరములలో భారత కార్మికుల కృషి ఫలితముగ ఆ భూము లన్నియు సుక్షేత్రములై, యజమానులు కోటీశ్వరులైరి. కాని జేశీయులు చైతన్యమును పొంది, స్వపరిపాలనాధికారము కొరకు ఆందోళన జరిపి, తుదకు స్వాతంత్ర్యమును పొందుటతో యూరపియను యజమానులు గృహోన్ముఖులగుటయు, అంతవరకు వారికి సేవ చేయుచుండిన కార్మికులనట్టేటవదులుటయు జరిగెను. అంతియే గాక, తమ సరుకుల ఉత్పత్తి ఖరీదును తగ్గించుకొనుటకుగాను స్థానిక కార్మికులకును, భారతీయ కార్మికులకును పోటీలు ప్రోత్సహించి సామరస్యము కలుగకుండ చేసిరి. సింహళము నందలి భారతీయుల సమస్య ప్రధానముగ ఈ విషయమునకు సంబంధించినదే.

సింహళ దేశమునందున్న దాదాపు 8 లక్షల భారతీయులలో 6 లక్షలమంది వ్యవసాయ కార్మికులే. వీరు దాదాపు 1500 కమతములందు పని చేయుచుండిరి. పది సంవత్సరముల క్రితము ప్రస్తుతము ప్రధానిగ ఉన్న డి. యస్. సేనానాయకేగారు, అప్పట్లో వ్యవసాయమంత్రిగ నుండి వ్యవసాయ గ్రామాభివృద్ధి పథకములపేరిట క్రమముగ భారతీయ కార్మికుల నిర్వాసితులను చేయుచు వచ్చెను. ఈ విధానమును విరమింపవలసినదని పండిత జవహర్‌లాల్ నెహ్రూ చేసిన విజ్ఞాపనమును వారు గౌరవించి యుండలేదు. తదుపరి కాంగ్రెస్ కార్యవర్గమువారు అచటి భారతీయుల స్థితిగతుల విచారించుటకుగాను సయ్యద్ మహమ్మద్‌గారిని సింహళము పంపెను. వారొక సమగ్ర నివేదికను కాంగ్రెస్ కార్యవర్గమునకు సమర్పించిరి. ఆ నివేదికనుబట్టి భారతీయులపై సింహళ ప్రజలకు ద్వేషము కలుగుటకు సహేతుకమైన కారణము ఒక్కటి ఉన్నట్లు కన్పింపలేదు.

సింహళ ప్రభుత్వము తమ దేశమునందలి భారతీయులు ద్వంద్వ పౌరసత్వమును కోరుచుండిరని అభిప్రాయపడుచు అట్టి వెన్నటికిని సాధ్యము గాదని తెలిపిరి. గత నాలుగు రోజులుగ రత్నపురలో సమావేశమైన సింహళ భారతీయ కాంగ్రెస్‌నందలి ప్రముఖుల ప్రసంగములును, సభతీర్మానములును సింహళ ప్రభుత్వారోపణ నిష్ఠురతకుమైనదని ఋజువు చేయుచున్నది. భారత ప్రధానామాత్యులు పండిట్ నెహ్రూకూడ ఏ దేశమునందు స్థిరావాస మేర్పరచుకొని ఉండిపోయిన భారతీయులు ఆ దేశపు పౌరులవనే భావించుకొనవలసి యుండునని హెచ్చరించెను. ఇటీవల సింహళప్రధానితో జరిపిన సంప్రతింపులందు కూడ వారిదే వాదమును వినరించి యుండిరి. బర్మా, సింహళ, భారతదేశములు మూడును అనేక హేతువులనుబట్టి ఏకదేశముగనే వ్యవహరింపవలసి యున్నవి. అట్టి పరిస్థితులలో సంకుచిత దృక్పథముతో ప్రవర్తించి అనవసరమగు సంఘర్షణలకు వారి తీయగల ప్రస్తుత విధానమును అనుసరింపక, ఏదేశమునకు చెందినవారైనను, ఈ మూడు దేశములందు ఒకే పౌరసత్వమును కలిగి యుండునట్లు ఏర్పాటు చేసుకొనుట శ్రేయస్కరము. బర్మా, సింహళ, భారతదేశములు భౌగోళికముగ పరస్పరాధీనములని గుర్తింపవలసి యున్నది.

సింహళ భారతీయుల పౌరస్వత్వములు

కాంగ్రెసు అష్టమ వార్షిక సమావేశములో తీర్మానము

రత్నపుర, మే 16: సింహళ భారతీయ కాంగ్రెస్ అష్టమ వార్షిక సమావేశములో సింహళ పార్లమెంటు సభ్యుడున్నూ, కాంగ్రెస్ పూర్వాధ్యక్షులున్నూ, అయిన శ్రీ ఎస్. తొండమాన్‌గారు నేడే తీర్మానమును ప్రతిపాదించిరి:- "సింహళములో నివసించుచున్న భారతీయులపౌరస్వత్వముల విషయమై న్యాయమైన ఒడంబడిక ఒకటి తక్షణమే సాధించవలెనని సింహళభారతీయ కాంగ్రెస్ అష్టమ వార్షిక సమావేశం విజ్ఞప్తి చేయుచున్నది.

రాయబారములు ప్రారంభమైనవి మొదలుకొని ఇంతవరకు ఉభయదేశముల ప్రధాన మంత్రులు తీసుకొన్న చర్యలను, ముఖ్యముగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రదర్శించిన ఆసక్తిని, ఈ సభవారు ప్రశంసించుచున్నారు. సింహళంలో నివసించుచున్న భారతీయులకు సింహళ పౌరస్వత్వములను అనుగ్రహించెడి అధికారం అర్హతి ఉన్నదని సూత్రప్రాయముగా గుర్తించవలెను; ఈ సూత్రమునకు విరుద్ధమైన ఏ ఒడంబడికను సింహళభారతీయులు ఆమోదించజాలరనీ, సింహళంలోనుండి పరిణమించగలదనీ, ఈ మహాసభ పునరుద్ఘాటించుచున్నది."

జి. ఆర్. మోతా, డాలిసింగర్ ప్రభృతులు తీర్మానమును బలపరచిరి. అనంతరం తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. జనవరి 30 వ తేదీన రానున్న గాంధీమహాత్ముని ప్రథమ వర్ధంతిని జయప్రదముగా జరుపవలెనని సభవారు మరొక తీర్మానమును కావించిరి. సభికులు గాంధీమహాత్ముని సంస్మరణార్థం ఒక నిముషముసేపు మౌనముగా నిలుచుండిరి. పాశ్చాత్యరాజ్యముల ఆర్థిక పీడనమునుండి బైటపడుటకు ఆసియా దేశములన్నీ కలిసి కట్టుగా కృషిచేయవలెనని విజ్ఞప్తి చేయుచూ మహాసభ ఇంకొక తీర్మానము కావించెను.

మాజీ మద్రాసు ప్రధానమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు సింహళ భారతీయ కాంగ్రెసు సమావేశములో ఉపన్యసించుచూ, అధికార విస్తరణకై కొన్ని రాజ్యములు పన్నుచున్నా పన్నాగముల వల్ల యాత్వప్రపంచము నేడు ఉత్కంఠితమైపోయినదనీ, సింహళ భారతీయులు తమ హక్కులకై జరుపుచున్న పోరాటములో సంకుచిత స్వార్థ ప్రయోజనములను అశ్రద్ధ రానీయకూడదనీ, ఉద్బోధించిరి.

అన్నిపక్షములకు సంతృప్తికరమైన విధముగా సింహళ భారతీయుల సమస్య పరిష్కారమగునని తనకు దృఢవిశ్వాసమున్నదని, సింహళంలో ఇండియా హైకమీషనర్‌గా ఉన్న శ్రీ వి. వి. గారు చెప్పిరి.

ఇండోచైనా కార్మిక శిబిరంలో అలజడి

పారిస్, మే 16: మజార్ గూడా జిల్లాలోని ఇండోచైనీస్ కార్మికులనివాస శిబిరములలో గతరాత్రి జరిగిన పెద్ద గలభాను అణచివేసిన మార్సెల్సు పోలీసులు, అనేక రివాల్వర్లను, కత్తులను, కొడవళ్ళను పట్టుకున్నారు. గలభాలో 8 మంది మరణించిరి, 60 మంది గాయపడిరి: పోలీసులు 50 మంది నష్టుచేసిరి. గలభాకు కారణం వారిలోవారికి వచ్చిన రాజకీయ అభిప్రాయ భేదములట.

మదరాసులో వడగాలి

మదరాసు, మే 17:- నేడు నగరంలో వేని, ఆదివారాలు వడగాలిబొట్టి నేడు యింకను దెక్కువగా వీచుట్లు ఉదయం 10 గ. లకే సూచనలుపడినవి. శనివారం 106-2°, ఆదివారం 108½ డిగ్రీలుండెను. నేడు 108.°8 ఉన్నది. [illegible] ప్రపు గాలి 2 గ. లకు గాని తిరుగుటలేదు. అంతవరకు వడమటి వడగాడ్పులు కొట్టుచు వీధులలో ప్రజలు తిరుగలేకుండా నున్నారు. రోడ్లపై తారు కరిగిపోవుచున్నది. నిరుడీమాసంలో 107 డి. ఉండెను. 1946 మే 12 109 డి. ఉండెను. అంతకుమించియిదివరకెన్నడులేదు.

బెజవాడలో 118 డిగ్రీల ఉష్ణాధిక్యత

విజయవాడ, మే 17: నిన్న విజయవాడ ఎండవేడి విపరీతంగా వున్నది. ఈ ఏడు ఇంతవరకు ఇంత ఎండ కాయలేదు. నీడలో పెట్టిన థర్మామీటరు 118 డిగ్రీలను చూపినది.

ఇవాళ అంతే

విజయవాడ, మే 17: నిన్నటి కంటె ఉష్ణోగ్రత 118 డిగ్రీలుగా నున్నదనీ, రాత్రి 12 గంటలకు వేడిగాడ్పులు వీచుచూనే ఉన్నవి. నిన్న కనిష్ఠ ఉష్ణత 98 డిగ్రీలుగా నున్నది. ఎండ తీవ్రతవలన ప్రజలు ఇబ్బందులకు బయటకు రాకపోవుచున్నారు. [illegible] నున్నటి లాగే ఉన్నది. స్వ. వి.

దోమలతో యుద్ధము

క్షయ: నిరోధక టీకాలు

వాషింగ్‌టన్, మే 16; ఉష్ణజేశాల వ్యవస్థితనపు అంతర్జాతీయ మహాసభ అమెరికాలో వాషింగ్టనను నగరమందు సమావేశమైనది. అమెరికారాజ్యాల ప్రజారోగ్యమంత్రులకు డైరెక్టరగు డాక్టరు ఫ్రెడ్ సోపరుగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

పచ్చజ్వరమును కలుగజేసెడి ఒక విధమైన దోమను అమెరికాలో విస్తరించి యున్నది. యుద్ధసమయంలో దేశమధ్యము నందు ప్రజలను పీడించగల పంచమాంగ దశముగా యీ దోమలు పనిచేయగలవు. కనుక యీ దోమలను పూర్తిగా అమెరికా సంయుక్తరాష్ట్రములందు నిర్మూలించుటకు ప్రయత్నము చేయవలెను. బ్రేజిలులోను బోలీవియాలోను ఈ దోమలు నిర్మూలింపబడినవి. యుద్ధకాలంలో వచ్చే జ్వరమును పుట్టించెడి దోమలను క్రిములను శత్రువులు వ్యాపింప జేయవచ్చును. కనుక దానిని నిర్మూలించుటకు ఇప్పటికే పూనుకొనవలెను. ఏడిస్ ఏజిప్టయి అను క్రిములు దోమలద్వారా అనేక ప్రాంతాలకు వ్యాపించును. ఈ క్రిమి ఎండాకాలములో అమెరికా సంయుక్తరాష్ట్రములో అనేక ప్రాంతములందు వృద్ధిపొందు చున్నది.

"బి. ఇ. జి." అనే పేరుగల టీకారసిని పొడుచుటవల్ల క్షయవ్యాధి రాకుండా నివారించవచ్చునని పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయ ప్రొఫెసరను డా॥ జోసెఫ్ ఆరన్సనుగారు చెప్పిరి.

అమెరికాలోని రెడ్ ఇండియను జాతి వారిలో క్షయవ్యాధి ఎక్కువ ప్రబలముగా వ్యాపించియున్నది. వారికి యీ "బి. ఇ. జి" టీకాలుపొడుచుటవల్ల వారిలో క్షయ వ్యాధి నివారింప బడుచున్నది.

స్పెయినుయెడల బ్రిటిషు అభిమానం

పశ్చిమ అయిరోపారాజ్య కూటంలో చేర్చవలెను

లండను, మే 16: అయిరోపా రాజ్యకూటంలోనికి స్పెయిను రాజ్యమునుకూడా చేర్చవలెనని బ్రిటనులోని కన్సర్వేటివు పార్టీవారు కొంత పట్టుదలను చూపుచు ఆ విషయమై కొంత ప్రచారమును సాగించిరి. లండను టైమ్సు పత్రికలో యీవిషయమై కొందరు బ్రిటిషు కన్సర్వేటివు ప్రముఖులు వ్యాసములు వ్రాసిరి. పారిశ్రామికులలో కుంటెరి పిల్లవానిని ఇతర పిల్లలతో చేరనీయకుండా దూరముగా ఒకమూల నిలుపుబెట్టిన విధంగా స్పెయిను రాజ్యమును బహిష్కరించిరి. దానిని అయిక్యరాజ్య సమితిలోనికి చేర్చుకొనలేదు. పూర్వపు పథకము ననుసరించి అమెరికా ప్రభుత్వముచే ద్రవ్యసహాయ మందుకొనబడు రాజ్యములలోకూడ స్పెయినును చేర్చలేదు. అయిరోపాపశ్చిమరాజ్యకూటములోకూడా చేర్చలేదు. అయినప్పటికి పశ్చిమరాజ్యాలవారికి కమ్యూనిస్టు భయము తరిమివేయగ స్పెయిను కూడా తరిమివేయు. అట్టి స్థితిలో అయిరోపాపశ్చిమరాజ్యకూటములోనికి స్పెయిను చెందకు చేర్చుకొనకపోవుట అని బ్రిటిషు కన్సర్వేటివుపక్ష సభ్యులగు మైకేలు ఆర్టుగారు గురువారం కామన్సుసభలో వాదించియుండిరి. ఈ విషయమునే లండను టైమ్సుపత్రికలో వ్రాసియుండిరి. రష్యాలోని నియంతాధికారము చాలా దారుణముగా నున్నది కాని స్పెయినులోని నియంతాధికారము అంతగా దారుణముగాలేదు. చాలా దౌర్జన్యముగల నియంత ప్రభుత్వమికి కనుక స్పెయినును బహిష్కరింపవలసిన పనిలేదని ఆర్టుగారు వ్రాసిరి.

పాకిస్థాన్‌కు చాటుగా వస్త్రాల రవాణా

వ్యాపారస్థుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 16: లక్షలు పాకిస్థాయల విలువగల నుష్టమ పాకిస్థానుకు చాటుగా పంపు యత్నించుచున్న రెండు డజన్లమంది వర్తకస్థులను, సర్దార్ పటేల్ కన్ట్రోలు వారు అరెస్టులు గతరాత్రి చేసినట్లున్నారు. గత వారంలోకూడ ఇటువంటి సంఘటనలు, అరెస్టులు జరిగినవి. కట్టినవెంటనే ట్రక్కులలో నుష్టను బయలుదేరి పాకిస్థాన్ ఇంకా పకిస్థాను పట్టణములకు వస్త్రాలను పంపి అక్కడనుండి గులేగుగా పాకిస్థానుకు పంపబడుచున్నవని ఈ వర్తకుల ఉద్దేశ్యం.

బరోడా ప్రధానామాత్యపదవి

డా॥ జీవరాజ మెహతాకు సంస్థానాధీశుని పిలుపు

బరోడా, మే 16: భారత ఆరోగ్యశాఖ డైరెక్టరు-జనరల్ డా॥ జీవరాజ మెహతాను బరోడా ప్రధానమంత్రిగా అంగీకరించి, మంత్రివర్గము నేర్పరుపవలసినదని ఆయన నాహ్వానించుటకు బరోడా మహారాజా ఒప్పుకొన్నట్లు తెలియుచున్నది.

జీవరాజమెహతా బరోడా రాగానే తన మంత్రివర్గమును స్థాపించును. రాజకీయ సమస్యలగూర్చి చర్చించుటకు ప్రజామండలి, ధారాసభపార్టీలు త్వరలో సమావేశము కాగలవు.

మౌంట్‌బాటెన్ నిర్ణయం

(1-వ పేజీ తరువాయి)

వారి అభిప్రాయములనుకూడా తెలుసుకొందురు.

వారంరోజుల సెలవుమీద వెంగుళూరులోఉన్న కె. ఎమ్. మున్షీగారు కౌంపెబెల్‌జాన్సన్‌ను కలుసుకొనుటకై సెలవు పూర్తికాకమునుపే మైద్రాబాదు తిరిగి వచ్చిరి.

జాన్సన్‌తో సంభాషణలు పూర్తిచేసుకొని మున్షీగారు ఇవాళ అపరాహ్నమే వెంగుళూరుకు విమానములో వెళ్ళిపోయిరి.

నల్లగొండ జిల్లాలో గ్రామ దహనాలు

ఒక భారతీయ పౌరుని కాల్చిచంపుట

చిట్యాల, మే 10: నల్లగొండ తాలూకా పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు చిట్యాల పోలీసు అమీను ఒకలారీ పోలీసులతో రజాకార్లతో (చ 30 ఖురుబాను రోజు పగలు 12 గంటలకు) చిట్యాల పోలీసుస్టేషన్‌నుండి బయలుదేరి, చినకొత్తపల్లి తాలూకా మర్రిగ్రామము శివారు పల్లెలను మెగిలిదొరి, బోయెనబ్బ, మరి వళ్ళంలకి వారు పల్లెయను ఏంబాయి గ్రామములకుపోయి గృహములను పశువుల కొట్టములను, గడ్డివాములను పరశురామప్రతి గావించిరి. తాటియాకుల ఇండ్లన్ని పూర్తిగా బూడిద అయ్యెను. ఏంబాయిగ్రామ వాస్తవ్యులు అను రైతు పోలీసుల రాకచూచి పరుగెత్తుచుండగా అతని తుపాకితో కాల్చి చంపిరి. ఆ వ్యక్తి తుపాకి నుండు తగిలిన తర్వాత సుమారు మూడు పర్లాంగులు పరుగెత్తి నేల గూలి ప్రాణము విడిచెను. ఆ మూడు పల్లెలలో 25 మంది రైతులను పట్టుకొని విపరీతముగా దెబ్బలు కొట్టి, చిట్యాల పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చిరి. ఇద్దరికి తలపైన పెద్ద గాయములు తగిలినవి. సత్తిరాము య్యను హమార్కు చేతులు కాళ్ళు కెత్తుకు కాళ్ళవలమ్యెను. పై రైతులను పట్టుకొని వచ్చుచుండగా ఏంబాయిగ్రామ స్త్రీలు రుసు భర్తలను వంపుమనగన్న భీతిని, తాము జీవించుట నిమ్ములమని రెలచి భావిలో దుమికిరి. సర్కిల్ ఇన్‌స్పెక్టరు అనిపూచి రెన జనాలను వెంటనే భావిలోకి దింపి ఆ స్త్రీలను బయటకి తీయించి "మీ భర్తలను చంపుము" అని హామి ఇచ్చిరట. ఈ గృహదహనమునకు కారణము పల్లెలవారు కాంగ్రెసు, కమ్యూనిస్టులకి ఒకటి రెండు సార్లు భోజన వసతులు కల్పించలేనట.

ఈరోజు మెగిలి దరిచర్ల మరియొక విషాద సంఘటను జరిగెను. నల్లగొండకు తూర్పునగల చిప్పర్తి అను గ్రామములోని రజాకార్లు భారతసామ్రాజ్య ప్రాంతపౌరుడ్ని నొకనిని పట్టుకొని నల్లగొండ పోలీసు మెంతలమీదకు వెచ్చి అప్పగించిరి. అతడు చూచుటకు ఒక యోగిలాగుండెనని తెలుసు స్వచ్ఛముగా గూటలాడి గలుసునని. అపరిచిత నల్లగొండ జిల్లా పటము యున్నదనియు, అతడు భారతప్రాంతములోని సి. ఐ. డి. అనియు పోలీసులు అనుమానించారు. అతడు మూడురోజులనుండి నిరాహారదీక్షను బూనియున్నట్లు కూడ తెలియచ్చినది. నిన్నటిరోజు (చ 30) ఖురుబాను పండుగ (క్రమాలు) చిట్యాలస్టేషన్ అమీను వెంటవచ్చినవారు అతనిని తమ్ముంటు మెగిలిదొరికి కదిపింది తీసుకుపోయి ఒక బయలుప్రదేశమందు నిలుపుండబెట్టి, పైపు చమక్కులతో తుపాకితో కాల్చి చంపి, ఒక చెట్టుపుల్లకొట్టుగులో వేసి నిప్పంటించిరి. అదేరోజు నల్లగొండ ప్రాంతము విడిచిపోవుట. ప్రజలు చాలా భయభ్రాంతులైరి.

చిట్యాల పోలీసుస్టేషనుకు తీసుకువచ్చిన వారిని ఇంక విడుదల చేయలేదు. లంబాడీ పల్లెలకు పోయి విడుదలలో దుర్మార్గులకు సంప్రదింపులు జరుగుచున్నవి. పోలీసువారు వచ్చి తాలూకాలోని చుట్టుపట్టుల అనుగ్రామములు పూర్తిగా స్వంతగావించిరి. అక్కడ ఇక 30-40 గృహములు మాత్రము మిగిలియున్నవి.

అరబ్ విమానాలదాడి

(1-వ పేజీ తరువాయి)

పురోగమించుచూ జెరికో పట్టణమును ఆక్రమించుకొనినవి. ఇరాక్ సేనలు గూడా అబ్దుల్లా సేనలతో కలసి బోర్డాన్‌నదిని దాటి రూథర్ ఫోర్డ్ విద్యుత్ శక్తి యంత్రాగారములను ఆక్రమించు కొనినట్లు బాగ్దాద్‌నుంచి ప్రకటింపబడెను. టైబీరియాసరస్సుకు దక్షిణముగా జోర్డాన్ నది గట్టున నహారయార్ వద్ద ఉన్న విద్యుచ్ఛక్తి యంత్రాగారములు కావచ్చు. ఇటు వంటివి పాలస్తీనాలో మరియొక్కడా లేవు. దేశరక్షణగా లాంగిసట్లయిన బ్రతుకనిచ్చెదనని తెలుపుచూ, ఇరాక్ విమానములు, కావూర్, బస్రాన్ యూదునివాసములపై కరపత్రముల చదజల్లినవి. ఇక్కడి 40 మంది యూదులను కొన్ని ఆయుధములను ఇరాక్ సేనలు పశిపట్టుకొన్నట్లు తెలియుచున్నది. ఇరాక్ రీజెంట్ అబ్దుల్ ఇల్లాయే స్వయంగా పాలస్తీనాలో ఇరాక్ సేనలను నడుపుచుండెనని బాగ్దాద్ నగరములో అనుకొనుచున్నారు. లెబనీస్ సైన్యములతో కలసితమ సైన్యములు, గలిలీకి దక్షిణముగా సమాధిప్రదేశ పూర్వం బ్రిటిషు ఆధీనమునఉన్న సైనిక శిబిరమును ఆక్రమించినవని, సిరియా ప్రభుత్వం ప్రకటించినది. గలిలీ సముద్రం తూర్పుతీరమునఉన్న నూర్వాయిబ్ అను యూదు ప్రాంతమును సిరియా సైన్యములు చుట్టుముట్టినవని, మరి మూడు దిక్కుల ప్రాంతములనుంచి యూదులను తమ సైన్యములు తరిమివేసెనని పురోగమించుచున్న లెబనీస్ సైన్యములకు తోడ్పాటుగా, అనేక యూదు స్థావరములపై తమసైన్యములు దాడిచేసినవని సిరియా ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడెను.

యూదు విజయాలు

దక్షిణమున యూదునివాస ప్రాంతమైన నెగెవ్‌పై ఈజిప్షియన్ సేనల దాడిని తరిమివేసితిమని, 30 మంది ఈజిప్షియన్ సైనికులను హతమార్చితిమని యూదులు పెల్లడించిరి. జాఫాకు ఆగ్నేయముగా 15 మైళ్ల దూరంలోనున్న రెహోలా అను అరబ్ పట్టణమును తమ సైనికులు ముట్టడించుచున్నారనీ ఇర్గున్ జ్వీలియూమి (ఇప్పుడు యూదు సైన్యంలో అంతర్భాగమైనది. పూర్వం యూదు విప్లవసంస్థ) నేడు ప్రకటించినది.

జెరూసలెంలో భయంకరయుద్ధం

జెరూసలెం నగరములోనూ, పలుపలగాను భయంకరంగా యుద్ధము సాగుచున్నది. రెండు రోజులుగా యీ రంగమున సాగుచున్న యుద్ధములో అరబ్బులదే ముందంజగా నున్నట్లు తెలియుచున్నది. కడచిన రాత్రి చాలా ప్రొద్దుపోయినతరువాత, నగరంలోని యూదు నివాస ప్రాంతములపైన అరబ్ శత్రుఘ్నులు అతి భీకరముగా కాల్పులు జరిపినవి. జాఫా గేటుగద్ద భయంకర యుద్ధం జరుగుచున్నది.

టేల్‌అవీవ్ జెరూసలెం రోడ్డుపైన ఉన్న లాట్రన్ అనే అరబ్ స్థావరం కోసం తీవ్రమైనయుద్ధం జరిగి పర్యవసానముగా యూదులు శేషమైనట్లు తెలియుచున్నది. టెబనీస్ పరిసరాలమీద మాలికి యీ గ్రామంకోసం జరిగిన పోరాటములో కనీసం 200 మంది అరబ్బులైనా హతులైనారని యూదులు పైన్యము సగనా యీ రోజు ప్రకటించినది. మైత్రిబిస్ పరిసరాలకు దక్షిణముగాఉన్న యూదు స్థావరములపై కడచినరాత్రి అంతా అరబ్బులు కాల్పులు జరుపుతూనే ఉండిరని, యీ ప్రాంతములో అరబ్ సామర్థ్యశక్తి యూదుసైన్యము ఎదుర్కొని పోరాడుచున్నదని హగానా ప్రకటించినది.

హైఫాకు ఈశాన్యముగాఉన్న అరబ్ కేఫఫ్టణము ఎకర్‌ను ముట్టడించితమని, యేడు గుణాన్నైనా అది తమకు లొంగిపోగలదని యూదులు ప్రకటించిరి. టెల్ అవీవ్ - జెరూసలెం రోడ్డును అడుపులలో నుండుకొనుటకై జరుగుచున్న యుద్ధంలో యూదులదే పైచేయిగా నున్నదని, జెరూసలెంకు 14 మైళ్ల దూరంలో బాబా ఎల్ డా స్వాన్‌కనుమ దగ్గిపానాన్నున్న జేల్ అ దూర్ అను అరబ్ గ్రామము యూదులచే జిక్కెనని తెలియచ్చెను. ఇది ఈ రోడ్డుపైన అతిముఖ్యమైన అరబ్ కీలకస్థానం.

కర్తవ్యత యం

నూత్నముగా అవతరించిన యూదు రాజ్యాలు ఒక అగ్నిపరీక్షకు నురియయ్యెనని, యీ విషమఘట్టంలో ప్రజలందరూ ప్రభుత్వమునకు అండగా నిలువవలెనని ఇస్రాయిల్ ప్రభుత్వము ప్రజను పర్యాయముగా యీ రోజు అధికారాత్మకముగా పిలుపునిచ్చినట్లు తెలిసినది. ప్రజలు వారి సమర్థించి బిజ్ఞప్తి చేసినవి.

"మనం ఒంటరిగా పోరాడుటలేదు. ప్రపంచము నందంతటా నున్న యూదులు, తాగరవారు ప్రపంచము అండగా నిలువబడినవారు" అని ప్రజా సామాన్యమునకు ధైర్యము చెప్పెను. అరబ్ దండయాత్రనిరోధము, పలువ ప్రాంతాలను, యూదు రాజ్యాభ్యుదయ కృషి—ఈ మూడు తక్షణం ఇస్రాయిల్ ప్రభుత్వం నిర్వహించవలసిన పనులు. కన్నీళ్లోడ్చుట, రక్తము ధారపోయుట, ఆస్తిపాస్తులకు, ప్రాణములను త్యాగము చేయుట కన్నా కష్టించి పనిచేయుట, ఇనివినా ప్రస్తుతరి యూదుప్రజలకు యేసుఖముండదని హెచ్చరిక చేసినది.

పాలస్తీనాకు మస్టీ ప్రయాణం

జరూసలెం మస్టీ హాజీ అమీన్ ఎల్ హుస్సేనీ, డమాస్కస్‌నుంచి ఈఉదయం విమానంలో బయలుదేరి పైరోకి వస్తానని అనటనుంచి పాలస్తీనాకు పోవుటే ఆయన ఉద్దేశ్యమని డమాస్కస్‌నుంచివచ్చిన ఒక వార్తవల్ల తెలియుచున్నది. అరబ్ అధిష్ఠాన సంఘసభ్యులుకూడా యీయన వంట వెళ్లిరట.

సిరియా అధ్యక్షుని ఉద్బోధ

మీరు సాధించుచున్నదనిని 7 కోట్ల అరబ్ ప్రజలకీర్తి కనిపెట్టుచున్నదను సంగతి విస్మరించకండి. పాలస్తీనా రక్షణపై యీనాడు మీరు చేయుచున్న త్యాగములకు, అరబ్ ప్రపంచము తరతరములుగా ఋణపడిఉండును. ఈ చరిత్రాత్మకమైన ధర్మనిర్వహణ మీపాలిటబడుటు నిజముగా మీరు గౌరవింపబడితిరనే అని సిరియా అధ్యక్షుడు తన సైన్యములకు ఉద్బోధించెను.

అలెగ్జాండ్రియా రేవులో బెల్జియంనౌక అటకాయింపు

పాలస్తీనా యూదులకు ఆయుధములను కొనిపోవుచున్నదను అనుమానంపై అలెగ్జాండ్రియా రేవులో బెల్జియంనౌకను రేవు అధికారులు అటకాయించిరి.

పాలస్తీనాలో అరబ్‌పోరాటం

ఇండోనేషియన్ ముస్లిం యువజన సమితి సానుభూతి

బటేవియా, మే 16: పాలస్తీనాలో అరబ్ లీగ్ సాగించుచున్న పవిత్రయుద్ధం పట్ల తమ సానుభూతి వెల్లడించుచూ, ఇండోనేషియన్ ముస్లిం యువజనసంస్థ ఒక సందేశము పంపించినదని ఇండోనేషియా వార్తాసంస్థ అంటారా నేడు వెల్లడించెను. "ఈ పవిత్రయుద్ధములో విజయము అరబ్ రాజ్యములదేనని తాము విశ్వసించుచుంటిమని, ప్రపంచములోనిముస్లిం రాజ్యములన్నీ అరబ్ పోరాటమునకు సహాయపడవలెనని, ముస్లిం యువజన సమితి తనసందేశములో తెలిపెను."

అరబ్ దురాక్రమణనిరోధానికి అమెరికా పూనుకోవాలి

హెన్రీవాలెస్ సూచన

లాసుఏంజలీస్, మే 16: పాలస్తీనాలో స్వతంత్ర యూదురాజ్యమైన ఇస్రాయిల్‌పై, అరబ్ రాజ్యముల దురాక్రమణ నరికట్టుటకు వెంటనే అమెరికా తగిన ఒత్తిడి తేవలెనని, అమెరికా అధ్యక్షుపదవికి పోటీచేయుచున్న హెన్రీవాలెస్ పత్రికావిలేఖరుల సమావేశములో మాటలాడుచూ అనెను.

"పాలస్తీనాపై అరబ్ సైన్యముం దండయాత్ర నిలిపివేయబడునంతవరకూ, నూనెగనులు గల అరబ్ రాజ్యముల రాజులకు అమెరికన్ నూనెకంపెనీలు పన్ను డెల్లించడం మానుకోవలెను" అని వాలెస్ సూచించెను.

డేరాడూను రైలు ప్రమాదం

30 మంది మరణించిరి

కలకత్తా, మే 16: నిన్న ఉదయము [illegible] 9 మైళ్ళ దూరములో జేరాడూను ఎక్స్‌ప్రెస్ రైలుబండి ప్రమాదము జరిగిన సందర్భములో చనిపోయి నవారి మొత్తము సంఖ్య 30 అని యింపరకు లెక్కతేలుచున్నది. మిగిలిపోయిన రైలుపెట్టెలక్రింద నుండి కొన్ని శవములు వెలికీయబడెను. గాయపడిన వారిలో ఇద్దరు ఆస్పత్రియందు మరణించిరి. మొత్తము గాయపడినవారు 101 మంది. వీరిలో 41 మంది గవర్నమెంటులోని ఆస్పత్రులలో చేర్చబడిరి. వారిలో 19 మందికి తీవ్రగాయములయ్యెను. మిగిలిన వారికి సాధారణమైన దెబ్బలు తగిలినవి.

బిలోహికి రాష్ట్రపతి రాజేంద్రబాబు ప్రయాణం

అహమ్మదాబాదు, మే 17: రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాదుగారు నేడు ఉదయము విమానములో బొంబాయినుంచి శిక్కోలీకి ఈ మధ్యాహ్నం ఒంటిగంటకు ఇక్కడ బయలుదేరి వెళ్లిరి. అ

జీవితమున కాయత్తపడుట

లప్పటికిప్పుడు ఆటబొమ్మలతో, పసిపిల్లవాడు తనభావనాప్రపంచమునునిర్మించుచున్నాడు. అయితే, అతని తండ్రి యథార్థ ప్రపంచమునకు అతనిని తీసుకొనిరాయవలసిన బాధ్యత కలిగియున్నాడు. అతనికి రక్షణ చేకూర్చవలెను. జాగ్రత్తల అతడు లేన తెలివితేటలను సంపాదించి తగినపలితములు పొందగలడు.

రూబీ జనరల్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదములు, ఎయిర్ క్రాఫ్ట్, విమాన ప్రయాణీకులు, మోటార్ బండ్లకు మూడవపార్టి రిస్కులు, వ్యాపారపరమైనదేయగుడను

హెడ్ ఆఫీసు: 21, దర్యాగంజ్, ఢిల్లీ.

మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి. రోయంపేట్టాలు ఆఫీసు: నెం. 17, చిన్నక్కర్తై వీధి, తెప్పాకులం పోస్టు, తిరుచ్చినాపల్లి. వీలోనుకు వీధి ఏజంట్లు: చిదంబరంలో దేశాయ్ & కో, పోస్టు బాక్సు నెం. 374, మహమూద్ బిల్డింగు, మెయిన్ వీధి, కొలంబో.

ఆంధ్రజిల్లాలకు వీధి ఏజంటు: శ్రీ వి. హెచ్. వి. రామదాస్, గవర్నరుపేట, బెజవాడ.

మెండరు

గవర్నమెంటు కొతామీద 1946 సంవత్సరాంతము వరకు అమెరికన్ ఆర్మీ సర్ప్లస్ స్టాకులనుండి తీసికొనబడి, ఇప్పుడు అపడి RBSD మద్రాసు గవర్నమెంటు గోడౌన్సులో నుంచబడియున్న దిగువ దాఖలా 1 టన్ను 6255 పౌండ్ల పాంపాడి కొనుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వివరములు: 11 తేనులు (3 టన్నులు తక్కువ) క్లిం మిల్కు పౌడరు (12×[illegible] పౌనుల టిన్నులు) 7 తేనులు ఇతర రకముల పౌడరు (12×[illegible] పౌనుల టిన్నులు).

టెండర్లు, దిగువ పేర్కొనబడినదాటుచే 1948 మే 29 వ తేదీ పగలు 12 గంటల వరకు తీసికొనబడును. టెండరు ఫారములు, షరతులు గురించిన వివరములు పోస్టుద్వారా గాని వ్యక్తిగతముగాని, దిగువ పేర్కొనబడినదానినుండి తెలిసికొనవచ్చును.

వి. ఎస్. రాజన్, ఐ. సి. ఎస్., డిప్యూటీ కమిషనర్ (జనరల్).
చీఫ్ ఆఫ్ రెవిన్యూ (ఫైనల్ సప్లయిస్), చేపాక్, మద్రాసు.

ఇండియా గవర్నమెంటు
డిస్పోజల్సు
టెండరు నోటీసు

విశాఖపట్టణము డిస్పోజల్ స్టోర్సువద్ద టూల్సుతోను 2 స్పేరు చక్రములు కైట్లుతో కూర్చిగా నున్న కమ్రెయిలర్ కిరణతో సహా ఒక స్కామెల్ 30 టన్ను ఆర్టిక్యులేటెడ్ బాంబ్ ట్రాన్స్పోర్టర్ కాని, తీసుకొనిపోవుటకు సీలువేసి కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

సూపర్ స్క్రయిబ్ రిఫరెన్సు	టెండరు నెం. RCM/3600/MN.
చేరవలసిన ఆఖరు లేదీ	17-6-1948 తేది సాయంత్రము 3 గంటలు.
టెండరు బహిరంగముగా తెరచుట	17-6-1948 తేది సాయంత్రము 4 గంటలు.
అర్హులు అంగీకారము కొరకు తెరచి యుంచబడు గడువు	30-6-1948.
రిజర్వు ధర:	బాటుకు రు 9,000/-లు
ధరావతు పైకము	టెండరు విలువలో 10%కు తగ్గని మొత్తము ఇండియన్ బ్యాంకు లేదా రిజర్వు బ్యాంకు లేదా గవర్నమెంటు ట్రెజరీలో రిజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మదరాసు వారి కొరకు డిపాజిట్ చేసి, ఆ చలానా లేదా రశీదు టెండరుతో జతపర్చబడును.

ఫారం Con. 117 లోని షరతులు, నిబంధనల ప్రకారము అమ్మకములు జరుగును. పదము ఫారము అన్ని డిస్పోజల్ ఆఫీసులలోను చూపవచ్చును.

స్టోర్సుల మొత్తములు, టెండరుదారులకు ఇవ్వబడును. అమ్మకపు షరతులు పరిశీలించి టెండరు ఫారములు నగదుగా గాని, పనియాదేశము ద్వారా గాని టెండరు టెండరు ఫారముల కిట్టు 1-8 రు. 5/-లు పంపించి రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారినుండి పొందవచ్చును. లేదా పనిచేయు జిల్లాలో ఆఫీసులందు చూచుకొనవచ్చును. టెండరు గురించిన సందేహములు పంపరాదు. టెండరు ఫారములు ట్రాన్సుఫరు చేయరాదు.

స్టోర్సులు లిస్టు చేయుటకు అనుమతి పత్రములు యీ ఆఫీసు నందు పంపబడవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మదరాసు.

రాష్ట్ర ఆహార పరిస్థితులు

విశాఖపట్నం జిల్లా

విశాఖపట్నం, మే 15: కంట్రోలు తొలగించినప్పటినుండి యీ జిల్లాలో ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవి. విశాఖపట్నంలో 8 చౌకధాన్యపుడిపోలు వారం రోజులకిందట ఏర్పాటు చేయబడినవి. వీటిలో మనిషికి రెండు జోన్నలు, 8 జె బియ్యము మామూలు ధరలకు యిచ్చుచున్నారు. పల్లెలలో యీ మాదిరి ఏర్పాట్లుగూడ లేవు. పరిస్థితులు యీ విధంగానే కొనసాగినచో త్వరలో క్షామం రాగలదని ప్రజలు ఆందోళన పడుచున్నారు.

మదనపల్లి

మదనపల్లి, మే 14: కంట్రోళ్లు తొలగించినప్పటినుండి యీ పట్టణములో ఆహారపదార్థముల ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవి. బియ్యము రూపాయకు ఒక శేరుకూడ దొరకుటలేదు. కిరసనాయిల్ కూడ దొరకుటలేదు.

కాంగ్రెసు ఎన్నికలు: నియమములు

విజయవాడ, మే 15: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఇట్లు ప్రకటించుచున్నారు: కాంగ్రెసు కొత్త నియమావళి ననుసరించి జరుగనున్న ఎన్నికలకై గావింపబడిన తాత్కాలిక నిర్ణయములు ననుసరించి, యిప్పుడు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సంఘసభ్యులుగావుండి కార్యకర్తల ప్రమాణపత్రములపై సంతకములు జీవనవారుమాత్రమే గ్రామ, పట్టణ, తాలూకా, జిల్లా, రాష్ట్రసంఘాల సభ్యులయ్యెదరు. అట్టివారే కాంగ్రెసు ఉపసంఘ ఎన్నికల్లో పాల్గొనుటకు అర్హులు. తదితరులు కాంగ్రెసుసంఘాల కార్యక్రమంలో పాల్గొనుటకు వీలుండదు. రాష్ట్రకాంగ్రెసుసంఘ సభ్యులందరికి యీ ప్రమాణ పత్రములు పంపించబడినవి. అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలకు అవసరమైనన్ని ప్రమాణపత్రములను పంపించాం. జిల్లా కాంగ్రెసు సంఘములు వారివారి జిల్లాకాంగ్రెసుసంఘ సభ్యులందరికి ప్రమాణపత్రములు పంపించవలెను. భాగపడిన జిల్లాకాంగ్రెసు, రాష్ట్రకాంగ్రెసు స్థానములను భర్తీచేయుటకు జరుపబడు సాధారణసభ్యుల సమావేశమునకుముందే సభ్యుల సంతకములు తీసికొనవలయును. జిల్లాకాంగ్రెసు సంఘములు తమతమ జిల్లాలలో భాగపడిన సాధారణసభ్యుల స్థానముల విషయాలను రాష్ట్రకాంగ్రెస్ సంఘమునకు వెంటనే తెలియజేయగోర్తాము.

ఈనెల 12 రాత్రి అనంతపురం తాలూకా దక్షిణభాగంలో పెద్దగాలితో వర్షము కురిసినది. నాగసముద్రం రోడ్డుమీద అనేకవృక్షములు నేలకూలినవి.

పారిశ్రామికశాంతి ఏర్పడితేనే మనదేశానికి అభివృద్ధి

జాతీయ ట్రేడ్ యూనియన్ ప్రథమ మహాసభ: సర్దార్ పటేల్ సందేశం: రాజేన్ద్రబాబు ఉద్బోధ

బొంబాయి, మే 16: "కాంగ్రెసు రాజకీయ పోరాటంలో నిమగ్నమై వున్న అవకాశం చూసుకొని దేశంలోని కొన్నివర్గాల వారు, కార్మికులను స్వలాభాలకు వినియోగించుకొనప్రయత్నించారు. ఆచరణ సాధ్యం కాని ఆశలను కార్మికులకు చూపి, ఈ సాహసిక విరోధులు దేశంలో అనేక విభేదములూ, విద్వేషాలనూ పురికొల్పి, ఆర్థికవ్యవస్థను భగ్నం చేశారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినటం కార్మికులకూ, దేశానికి కూడా హానికరమే. నియంత్రత్వాన్ని ప్రతిఘటిస్తున్నామన్న ఈ 'కార్మిక మిత్రులు' జాతీయోద్యమాన్ని భగ్నం చేసి తమ బలాన్ని అభివృద్ధిచేసుకోవలెనని ప్రయత్నిస్తున్నారు. ట్రేడ్ యూనియన్లను పార్టీ ప్రచారానికై వినియోగిస్తున్నారు. అందువలన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రంగంలోకి ప్రవేశించి, దేశంలోని వివిధ వర్గాలకూ స్థానాన్ని కలిగించి, దేశయోక్క అవసరాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నది" అని ఇండియా సహాయ ప్రధాని సర్దార్ పటేల్ ఈ దేశ బొంబాయిలో ప్రారంభమయిన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రథమ సమావేశానికి పంపిన సందేశంలో వివరించారు.

ఈ సమావేశం జయప్రదంకావాలని కోరుతూ పండితనెహ్రూ, సర్దార్ పటేలు ఆహారమంత్రి జెలక్ రామ్, మధ్యరాష్ట్రాల గవర్నరు పక్వాసా, సంయుక్తరాష్ట్ర ప్రధానిపంత్, పశ్చిమబెంగాల్ మాజీ ప్రధానిఘోష్, మొదలైనవారు సందేశాలను పంపారు. పండితనెహ్రూ సమావేశానికి శుభాంకలగాలని కోరుతూ సందేశాన్ని ప్రారంభించినారు. డా॥ రాజేంద్ర ప్రసాద్ సమావేశాన్ని ప్రారంభించినారు.

పటేల్ సందేశం

సర్దార్ పటేల్ సందేశం పూర్తిపాఠం ఈ క్రిందివిధంగాఉన్నది:

"చాలాకాలంకిందట గాంధీజీసూచనల ననుసరించి హిందూస్థాన్ మజ్దూర్ సేవకసంఘం స్థాపించబడినది. కాని అప్పట్లో ఆ సంస్థ, కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెలను తీర్చేపద్ధతిమీద, కార్మికులకూ యజమానులకూ, సత్సంబంధం కలిగించాలనే ఆశయాన్ని ప్రచారంచేయటానికే ఉద్దేశించి, దానికి పృష్ఠభాగం వహించటానికి కొద్దిచోట్ల మాత్రమే పని చేయనారంభించినది. కాని స్వాతంత్ర్యం కొరకు దేశంలో పోరాటం జరుగుతున్నందువలన ఇది ఎక్కువ అభివృద్ధి చెందలేదు. కాని చేసినంతలోనూ ఈ సంస్థ తన కర్తవ్యాన్ని జయప్రదంగానే నిర్వహించినది."

అనంతరం ఆయన దేశంలోని సామాజిక విరోధులు కార్మికులను పెట్రోళ్లన పెట్టటానికి ఎట్లా ప్రయత్నిస్తున్నారో వివరించబడినట్లుగా వివరించి జాతీయ ట్రేడ్ యూనియన్ కార్యక్రమాన్ని ఈ క్రింది విధంగా వివరించినారు.

"జాతీయ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈసంఘ విరోధులు చేసే చర్యలను మానక, దేశాన్ని ఆర్థికంగా నష్టపరచటం వలన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రంగంలోకి దిగినది. ఇది ఏర్పడి కొద్దికాలమే అయినప్పటికీ ప్రజలు, ముఖ్యంగా కార్మికులు, దీనిని ఎక్కువగా బలపరుస్తున్నారు. ఉత్పత్తిని అభివృద్ధిచేయటం. ఉత్పత్తిని సక్రమంగా పంపిణీచేయటం, అల్పజీవనమని ప్రభుత్వోద్యోగులు చాలాసార్లు ప్రకటించిపున్నారు. మనవియమైన కార్మికులకు, యజమానులకు, ప్రభుత్వానికి ఒక త్రిపక్ష ఒప్పందమును చేసుకున్నాము. మాటల్లో ఈ ఒప్పందానికి మన ప్రశంసించి, క్రియలో దానికి మన్నాయిట్టడం చేయాలని కోరికలు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అవిధంగా చేయదు. ఇది కార్మికులయొక్క, మొత్తం దేశం యొక్క అభివృద్ధినే కాంక్షిస్తుంది. ఆ విధంగా ఈరంగ ప్రవేశానికి చాలబలిష్ఠం కాగలదు. కార్మికులను స్వార్థపరుల నా యుక్తత్వం నుండి తప్పించి, కార్మికులకూ దేశానికీ ప్రస్తుత సంక్షిప్త స్థితులనుండి ఉద్ధరించగలదు. కార్మికులు, దేశము అంతరాభివృద్ధిపరచటంలో పారిశ్రామిక శాంతి అవసరం. అది లేకపోతే ఇన్ని సరంజామాలు ఉండికూడా భారతదేశం అభివృద్ధిచెందదు. ఆ పారిశ్రామిక శాంతిని నెలకొల్పుటానికే ఈ ఉద్యమం పనిచేయవలసి ఉన్నది. సమస్థితిని కర్తవ్యంలో జయప్రదమగు నాకు తమని హరుసున్నాను."

రాజేన్ద్రబాబు ఉద్బోధ

కాంగ్రెస్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఈ క్రిందివిధంగా ప్రసంగించారు.

"జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ స్థాపించి 12 నెలలే అయినప్పటికీ అద్భుతమైన విజయాన్ని సాధించినదని చెప్పవచ్చును. ఈ సంస్థ తనముందు పెట్టుకున్న ఉన్నత లక్ష్యాన్ని సాధించగలదనంటే శాంతియుతమైన, సత్య సమ్మతమైన మార్గాలనే అనుసరించవలెను. మన దేశంలో శాంతియుతంగానే సామాజిక విప్లవం రాబోతున్నది. ఇందులో కార్మికులు చాల ప్రధానమైన పాత్రను ధరిస్తారు.

కార్మికులకే కాక యజమానులకు కూడా కొన్ని బాధ్యతలు వున్నవి. వారు ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించేటట్లు ప్రజలు చూడవలెను. పరిశ్రమలన్నిటికీ ఒకదానితో నొకదానికి సంబంధం వున్నది. వీటిలో ఏమార్పు వచ్చినా, కార్మికుల జీవిత పరిస్థితులలో కూడా మార్పువస్తుంది. కాబట్టి కార్మికులందరూ, ముఖ్యంగా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసూ, దేశంలోని విభిన్న పరిస్థితులనూ జాగ్రతగా గమనించవలసి వున్నది.

కార్మికుల బుద్ధి సూక్ష్మతలోనూ, దేశ శక్తిలోనూ నాకు విశ్వాసం ఉన్నది. వారికి విషయాలన్నిటినీ యథార్థ స్వరూపంలో కనపరచి నట్లయితే, వారు తమ హక్కులనే కాక, తమ విధ్యుక్త ధర్మాలను కూడా గౌరవించగలరు."

జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుల ఆశయం

బొంబాయి, మే 16: ఈదేశ భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ఆ సంస్థ నాయకులు ఉపన్యసిస్తూ, గాంధీజీ అడుగుజాడల్లో సోషలిజమును సాధించటమే తమ ఆశయమని వివరించినారు. సోషలిస్టు సమాజస్థాపనకు మార్క్సు చూపిన జాతీయమార్గమూ, గాంధీజీ చూపిన శాంతియుతమార్గమూ వున్నవనీ, అందులో మనం శాంతియుతమయిన మార్గాన్నే అనుసరించవలసినదని వారు హెచ్చరించారు.

సంస్థ అధ్యక్షుడు హరిహరనాథశాస్త్రి గారు నాట్లాడుతూ, యజమానులు కార్మికుల హక్కులను తొలగించటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారనీ, తగాదాలవిషయమై మధ్యవర్తులు ఇచ్చిన తీర్పులనుకూడా వారు పాటించటంలేదనీ, ఈ విషయమై ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకోవాలనీ, హెచ్చరిక చేశారు. ఆయన కమ్యూనిస్టులను విమర్శించి, తమతో సహకరించవలసినదని సోషలిస్టులకు విజ్ఞప్తిని చేశారు.

బొంబాయి కార్మిక నివాసప్రాంతాలలో సమావేశం జరిగినది. విభిన్నప్రాంతాల నుండీ 1500 కు పైగా ప్రతినిధులు విచ్చేశారు. మినూసాని బొంబాయి ప్రధాని, ఖేర్, ఇతరమంత్రులు, ఖండూభాయ్ దేశాయ్ (ప్రజాపరిషత్సభ్యులు), ఆచార్య కృపలానీ, ఎస్. కె. పాటిల్, ఎన్. ఎస్. సీలం (బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులు), ట్రేడ్ యూనియన్ పరిషత్తు సంఘం (మోరల్ రిఅర్మమెంట్ ఎసోసియేషన్) సభ్యులు మరు సమావేశానికి విచ్చేశారు.

అధ్యక్షుని ఉపన్యాసం

డా॥ రాజేంద్రప్రసాద్ ప్రారంభోపన్యాసం చేసినతరువాత ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు హరిహరనాథశాస్త్రి ఈ క్రింది విధంగా ప్రసంగించినారు:

"కార్మికుల అభివృద్ధి, మనసంస్థ అభివృద్ధి, ఇవి రెండూ, మనం కార్మికులను ఎంతకాలకు సక్రమమార్గాన నడిపించగలం అన్న అంశం మీద ఆధారపడివున్నవి. మనం కేవలం తంతికారపే పోరాటం లేదు. ఈ సంకుచిత దృక్పథాన్ని కార్మికులు వెంటనే వదలివేయవలెను. నైతిక నేపథ్యంలో గల విలువను వారు గమనించకపోతే సర్వతోముఖమైన అభివృద్ధిని వారెప్పటికీ పొందలేరు. సమాజంలో అంతస్తోపాటు సమాజాన్ని, పౌరవాన్ని పొందలేరు.

కార్మికుల కడగండ్లు

యుద్ధానంతరం కార్మికుల కష్టాలేమీ తగ్గలేదు. అంతకంతకూ భరువు పెరుగుతున్నందువల్ల, వారిజీతం, కలుపుకొన్నప్పటికీ చాలటం లేదు. ఇల్లకొరత మరీ ఎక్కువగా ఉన్నది. ప్రభుత్వం ఈ విషయమై తగిన శ్రద్ధ తీసుకోవలెను. అయితే కర్మాగారాల యందు, కార్మికులను తగ్గించి వేస్తున్నారు. నిరుద్యోగులసంఖ్య నానాటికీ పెరిగి పోతున్నది. ప్రభుత్వం కేంద్రపరిధి యంత్రి పరికరాల పరిశ్రమలలో బినిరోగిలని కలదు.

యజమానుల విరుద్ధవైఖరి

ఈ కష్టాలే కాక, యజమానులు తమ హక్కులను అపహరించాలని చేసే ప్రయత్నాల వలన ఈనాడు, కార్మికులకు తీవ్ర ఆందోళనకలుగుచున్నది. కార్మికుల హక్కులు యజమానులు అపహరించకుండా చేసే శాసనాలేమీ లేవు. పారిశ్రామిక తగాదాలలో మధ్యవర్తులు చేసిన నిర్ణయాలను కూడా యజమానులు పాటించటం లేదు. పారిశ్రామిక తగాదాల విషయమై జరిగిన ప్రతి పక్షం ఒకటిబక్షను కార్మికులు అనుసరిస్తున్నారే కాని యజమానులు ఉల్లంఘిస్తున్నారు. కార్మికుల్లో ప్రబలుతున్న అసంతృప్తి, మితిమీరకమునుపే ప్రభుత్వం తగినజాగ్రత్త తీసుకోవలెను.

కమ్యూనిస్టులు కొద్దికాలంనుండీ చట్టవిరుద్ధమైన సమ్మెలను ప్రోత్సహిస్తున్నారు. హరిపనులు, జీతానికీ, కార్మికులకూ చాల హానికలిగించగలవు. కార్మికులు ఆ విషయాన్ని గ్రహించాలి. అందుచేతనే ఇప్పుడు కమ్యూనిస్టు పలుకుబడి తగ్గిపోతున్నది. పోషలిస్టులు దేశ ఆర్థికాభివృద్ధికి అడ్డురాకుండా, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లోచేరి, జాతీయ కార్మికోద్యమాన్ని బలపరచవలెను.

కార్మికులందరూ గాంధీ మహాత్ముని సూత్రాలకు దృఢంగా కట్టుబడవలెనని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. మీరు సత్యం, అహింస అనే ఉద్యమసూత్రాలను మరచిపోకూడదు."

సురేష్ బెనర్జీ

ఇంతకరకూ సంస్థకు అధ్యక్షుడుగా నున్న శ్రీ॥ సురేశచంద్ర బెనర్జీ ఈక్రింది విధంగా మాట్లాడాడు: "సోషలిస్టు సమాజాన్ని స్థాపించటానికి రెండు విశిష్ట మార్గాలున్నవి. వర్గవిద్వేషం, కార్మికవ్యాయమీద ఆధారపడిన మార్క్సిస్టుపద్ధతి ఒకటి. గాంధీజీమార్గం మరొకటి. కాంగ్రెసు వారులమయిన మనం (?) మార్క్సిస్టుపద్ధతిని అనుసరించము. తమ లక్ష్యాన్ని సాధించటానికి ముందు నష్టభర్గయిన కార్మికులన్నిటినీ అనుసరించి, అవన్నీ విఫలమయిన తర్వాతనే సత్యాగ్రహం చేయవలనని గాంధీజీ బోధించినారు.

దేశంలో వివిధవర్గాలయధ్యకూ భేదం లేకుండా ఉండాలంటే అది సోషలిస్టు సమాజంలోనే సాధ్యంకాగలదని ప్రపంచమంతా నమ్ముతున్నారు. అందువలన భారతదేశంతోపాటు మిగిలిన ప్రపంచమంతా సోషలిస్టు ఆశయాలవైపుకు మొగ్గినది.

కాంగ్రెసు కార్యదర్శి శంకర్రావు దేవ్ గారు మాట్లాడుతూ సర్వోదయ సమాజనిర్మాణమే ఈ సంస్థకు ఆదర్శంగా వుండవలెనని హెచ్చరించారు. సర్వోదయ సమాజంలో వీర్గగుణం, ఇతరవర్గాలను దోచుకొనకుండా, అందరికీ సమానహక్కులుగల సమాజమని ఆయన వివరించాడు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు అరిబ్ అలీ జాఫర్ భాయ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ప్రాబల్యంగల అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, జాతీయాభివృద్ధికి విరుద్ధంగా పనిచేస్తున్నందులకు కార్మికులకు దానిలో నమ్మకంపోయినదనీ, అందువలన ఈ జాతీయసంస్థకు బలం ఎక్కువయినదనీ అన్నాడు. కార్మికులకు గాంధీజీ చేసిన సేవలను ప్రశంసించి, ఆయన మన దేశంలోని సోషలిస్టు లందరిలోనూ అగ్రగణ్యుడనీ, ఆయన జన్మదినమయిన అక్టోబర్ 2 వ తేదీన 'యూత్ డే' జరపవలెనని అన్నాడు.

సమావేశం చేటిగాంధీ గాంధీజీ మనవానికి, సంతాప తీర్మానాన్ని చేసి దేశికి విరమించినది. సమావేశం తిరిగి రేపు జరుగుతుంది.

చూస్తే పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్?

కలకత్తా, మే 17: కరాచీ పాకిస్తాన్‌లో సరోజినీ నాయుడు నియమింపబడిన భారతప్రభుత్వం నిర్వేయించినట్లు తెలియుచున్నది. ఢిల్లీలో ప్రధాన కార్యాలయము ఉండగల ఒక జాయింటు హైకమిషనర్‌కు కరాచీలోనున్న హైకమిషనర్‌కున్న అధికారములే యుండును.

మాజీ పశ్చిమ బెంగాల్ ప్రధాని శ్రీ॥ బి. సి. ఘోష్ ఈపదవికి నియమింపబడినాడు. (యు. ప్రె.)

పోలీసులపై దౌర్జన్యం
ఆరుగురి అరెస్టు

కాచేస్వరగూడెం, మే 14: శ్రీరామనవమి ఉత్సవములు సందర్భమున కొందరు సారాయి నిల్వచేసినట్లు తెలిసి ఆకస్మికంగా ఎక్సైజు ఇన్‌స్పెక్టరు పోలీసు సబ్ఇన్‌స్పెక్టరుతో కలిసివెళ్లి సోదాలు జరిపి సారాయి నాశనమయిన పోలీసులను కొట్టివారనీ, అందుపై పోలీసులు ఆరుగురిని అరెస్టుచేసి నారనీ తెలిసింది.

జనగామ తాలుకాలోని ఒక కుగ్రామంలో బ్రాహ్మణకళ సమాజపాలెంలో గ్రామంలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసినది.

ఆర్థికం రాష్ట్రప్రభుత్వ సాగిరాజు నారాయణరావు ఆదేశము, పుట్టినింటి వున్న దివ్యాంగ్ కనుమరుగు [illegible] యుండగా, పిల్లలు మరణించినది. సమాచారము అనిశ్చితం మధ్యలో కలదని సా. దేశము కనుగొంటాయి చేయగా మా నల్లమందుతిని ఆత్మహత్య చేసుకొన్నట్లు తేలినది. (స్వ. వి.)

భయావహస్థితి
(1-వ పేజీ తరువాయి)

నిర్బంధము నియమములు గాలికి పెడతారు. ప్రోత్సాహపరచినట్లు అనుకూలించినట్లు ముస్లిమేతరులు సందర్శిని సంస్థానోద్యోగులనుండి పంచివేసెదరు. భారత యూనియనుమీదనే విరోధము అభిమానము కలిగియున్నయెడల భారతమును ఖండితములు సమర్థించినట్లయితే సమాజ అని యూనియనుమీదనే అభిమానముకల హైదరాబాదు పౌరులందరిని దేశద్రోహులని పరిగణించెదరు. రజాకార్లసంస్థ సమర్థన, జానిసిల సాధన సంపత్తి ఈక్రింది విషయములవల్ల తెలియవచ్చు: రజాకార్ల సంస్థకు మూలమగు ఇత్తిహాదుల్ ముస్లిమీన్ అధీనమున 7 దినపత్రికలు, అనేక వారపత్రికలు కలవు. హిందూసంఘములకు ప్రతికూలముగాను, అధికారవేళ ప్రభుత్వమునకు ప్రతికూలముగాను తీవ్రమగు ఉద్యమమును ప్రచారము చేయుటలో ఈ దినపత్రికలకు, వారపత్రికలకు సంపూర్ణమగు స్వేచ్ఛకలదు. నిజాము పరిపాలనా, ప్రచారశాఖాధీనత ఓరిపక్షమున ప్రచారము చేయుచున్నవి. ప్రజలకు పెట్రోలు లభ్యము కావన్నదు రజాకార్లకు పోలీసుశాఖ డైరెక్టర్ జనరలు ఒకరు అనుమతి పత్రములు వ్యాపారాలకు దినంతి పెట్రోలు లభించుచున్నది. సామాన్యముగా రజాకార్లను సేనలోను, పోలీసు శాఖలోను, సివిల్ గార్డులుగాను చేర్చుకొనుచున్నారు. సంస్థాన భూభాగములో రజాకార్లపై యెట్టి నియమనిబంధనలు విధించ నివ్వరు. వారిని ఖండింప సాహసించు పత్రికలను ప్రచురణకు పూర్వమే పరిశీలనార్థము పంపవలెనను ఉత్తరువుకు లోనగావించుచున్నారు.

సంస్థాన ప్రభుత్వ మద్దతుతో ఈరజాకార్ల గ్రామసీమలలో ఘోర కార్యములు చేయుచున్నారు. హైదరాబాదు నుండి హైదరాబాద్ పట్టణమున్న ప్రాంతములనుండి హిందువులు వలసిపోవుట నానాటికి హెచ్చుచున్నది. సరిహద్దున వారులు గావించునప్పుడును, సంస్థాన భూభాగములలో అత్యాచారములు గావించునప్పుడు రజాకార్లు పోలీసులతోను, మిలిటరీతోను కలసి వ్యవహరించుచున్నారనుటకు కావలసినంత సాక్ష్యము యిచ్చుటకు అధికారవర్గములవారికి చేరినది. పోచంపూర్ వద్ద జరిగిన దాడులు తెలంగాణా ప్రాంతములో జరిగిన దాడులు మినహా 200 దాడులు. రజాకార్లు ముఠాలు ముఠాలుగావచ్చి గావించినవని, లెక్కింపబడినవి. నల్గొండ, వరంగలు, బీదర్, గుల్బర్గా మున్నగు ప్రాంతములలో యింకా అత్యాచారములు జరిగినట్లు తెలిసినది. ఇది గాక రజాకార్లు తమ దాడులను భారతయూనియను భూభాగములోనికి విస్తరించిరి. ఇచ్చట వారు దాడులుగావించి, కోపిష్టులు, హత్యలు గృహదహనములు, స్త్రీ జనాపహరణములు గావించుచున్నారు. రజాకార్ల దాడులు మద్రాసు, బొంబాయి, సి. పి. రాష్ట్రీయ ప్రభుత్వములకు అపరిమితాంకోశన కలిగించుచున్నవి.

నిజాం ప్రభుత్వం: కమ్యూనిస్టులు

కమ్యూనిస్టుల యెడల నిజాంప్రభుత్వం తన్నుతిరిగి మార్చుకొనుటచేత పరిస్థితులు క్లిష్టమైనవి. పరిహార్థ కావలనుండి వచ్చి జాబితాచేసిన కమ్యూనిస్టులనుండి సంస్థానమును రక్షించుటకు రజాకార్లు ఉపయోగపడుచున్నారనియు, కమ్యూనిస్టులు అదృశ్యమగుటతో రజాకార్ల ఉపయోగం తగ్గిపోవుననియు నిజాం ప్రభుత్వంవారు చెప్పుచుండిరి. ప్రస్తుత హైదరాబాదు పరిపాలన రజాకార్ల చెప్పుచేతలలో నున్నదని, సంస్థానంలో కమ్యూనిజమును నిర్మూలించుట, రజాకార్ల లక్ష్యములలోనొక్కటని అధికారవర్గములవారు చెప్పుచు కమ్యూనిస్టుపార్టీపై అకస్మాత్తుగా నిషేధము తొలగించుట ల్ల ఆందోళనకలిగించు సారాంశములు తీయబడివచ్చుచున్నదనుచున్నారు. నెహ్రూప్రభుత్వమునకు ప్రతికూలముగానున్న కమ్యూనిస్టులతో వీరమైయూనియనును తీవ్రతరముగా ప్రతిఘటించుటకు రజాకార్లు యిట్లు చేయుటకు కారణమై యుండునని చెప్పుచున్నారు. అభిజ్ఞవర్గములు చెప్పుదానిని బట్టి నిజాం ప్రభుత్వము దాగియుండిన అనేక కమ్యూనిస్టు నాయకులపై వారంట్లు యిచ్చి వస్తు చేసి యున్నారు. సంస్థానమునందలి కొన్ని ప్రాంతములలో కమ్యూనిస్టుల ప్రతిఘటనప్రస్తుతము ఆగిపోయినదనియు, కొందరు పల్లె యిలాగు కరిమిల్లా గ్రామములపై రజాకార్లు నిర్మానుషముగా దాడులు చేయుచున్నారు. ఇప్పటికీ ముస్లిమ్ పత్రికలలో కమ్యూనిస్టులపై విమర్శ హెచ్చుగా అస్వస్థతయనుట మరియొక పరిస్థితిని చెప్పుచున్నారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధము తొలగించుటకు పూర్వము రజాకార్లు పత్రికలు కమ్యూనిస్టులపైనను, అధికారవర్గ ప్రభుత్వముపైనను స్వజనపోషణ వారలతో నింపివుండెను. ఇప్పుడు రజాకార్ల పత్రికలు కమ్యూనిస్టులపై స్వరం మార్చుట మానివి. ఈ కమ్యూనిస్టుల స్థానమును యిప్పుడు హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ ఆక్రమించినది. (ఆ. ప్రె.)

రజ్వీ ప్రలాపం
(1-వ పేజీ తరువాయి)

చున్నది." ఇండియా ప్రభుత్వము విధించే ఆర్థిక దిగ్బంధమును సాహస స్థయిర్యములతో ఎదుర్కొనవలసినదనీ, విశ్వాసపాత్రులనువారుగా మారి పోరాటములనినదనీ, కాసిం రజ్వీ తన అనుయాయులకు విజ్ఞప్తి చేసెను.

బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకల్లా ఆని రజ్వీ

హైదరాబాదు, మే 16: ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నాయకుడైన కాసిం రజ్వీ శుక్రవారంనాడు ఉక్కట జరిగిన ఒకబహిరంగ సమావేశంలో ఉపన్యసించుచూ, హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పబడునంటకల్లా అనీ, కౌండ్ టేబుల్ సమావేశమునకు ఎవరు ఆంగీకరించినా తానుమాత్రం అంగీకరించేదిలేదనీ విస్పష్టపరచెను. హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పుటకు సంస్థాన కాంగ్రెసువారు సాధించుచున్న ప్రభుత్వములు విఫలములు కావనునట్లు. ఇండియా యూనియన్‌వచ్చి తమకేమో ఉద్ధరించునని పేరాసలు పెట్టుకొన్నవారందరికి ఈ పరిస్థితి ఆశాభంగమే సంప్రాప్తించగలదు. ఇండియా యూనియన్ ఇప్పు

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్సు

టెండరు నోటీసు

కిందట వివరించిన టెక్స్‌టైల్స్, స్టోర్సు కొని, తీసుకొనిపోవుటకు డిపోల్ కచర్లలో సీల్డు టెండర్ల కోరబడుచున్నవి.

వివరణ :

టెండరు నెంబరు	పేరు.	మొత్తము.	టెండరు పెట్టు యూనిట్.	రిజర్వు ధర.
1.	గ్రే - డ్ఫ్ ఫ్ ఫ్ 'ఎ' గ్రేడ్ 28"	75343.4 గజాలు. ఒక్కొక్కటి 1200 గజాల చొప్పున	చేయి	రు. పై. 0–13–8 గజం 1 కి
2.	డక్ వాటర్ ప్రూఫ్ (పోర్టేబుల్) వెడ 32"	1381.22 గజాలు 2 చేతులు	పూర్తిగాలు	1–11–1½ గజం 1 కి
3.	డక్ వాటర్ ప్రూఫ్ (పోర్టేబుల్) వెడ 36"	3170.25 గజాలు 4 చేతులు	చేయి	1–11–1½ గజం 1 కి
4.	కాంప్ చైర్ నెం. 2. 36"	2460.5 గజాలు 1 చేతు	చేయి	0–8–8½ గజం 1 కి
5.	కర్టెంగ్ కాటన్ వెడ నెయ్యి ఒక్కటి 32 33"	186.5 గజాలు	లాట్	0–12–7½ గజం 1 కి
6.	డ్రిల్ ఫ్ ఫ్ 'A' గ్రేడ్ 33"	2766.47 గజాలు 3 చేతు	చేతు	1–2–6 గజం 1 కి
7.	డ్రిల్ ఫ్ ఫ్ 'A' గ్రేడ్ 28"	2163.72 గజాలు 1 చేతు	లాట్	0–15–10½ గజం 1 కి
8.	డక్ స్పెషల్ ఫ్ ఫ్ హెవి 29/30"	173.14 గజాలు.	లాట్	2–1–3½ గజం 1 కి
9.	డక్ హెవిగ్రే 36"	892.75 గజాలు 4 చేతు	లాట్	2–1–7½ గజం 1 కి
10.	.. .. 72"	62.44 గజాలు 1 చేతు	లాట్	4–3–3 గజం 1 కి
11.	సూయింగ్ కాటన్ 6/60 s గ్రే అన్‌బ్లీచ్డ్ ఒక్కొక్కటి 500 గజాల రీల్సులో	2710.37 గ్రాస్ రీల్సు	500 రీల్సు	58–13–0 గ్రాస్ రీల్సుకు
12.	సూయింగ్ కాటన్ 6/36 థ్రెడ్ గ్రాస్ వైట్ ఒక్కొక్కటి 400 గజాల రీల్సులో	76525.39 గ్రాస్ రీల్సు	5000 రీల్సు	58–1–0 గ్రాస్ రీల్సుకు
13.	.. .. .. ఒక్కొక్కటి 1000 గజాలు	419.98 గ్రాస్ రీల్సు	లాట్	80–0–4 గ్రాస్ రీల్సుకు
14.	సూయింగ్ కాటన్ 6/36 s పార్సల్ గ్రాస్ కర్లర్ (Vat) ఒక్కొక్కటి 400 గజాల రీల్సులో	201323.05 గ్రాస్ రీల్సు	10000 రీల్సు	61–12–0 గ్రాస్ రీల్సుకు
15.	* దోషతెర (అసార్టెడ్)	1677.81 గజాలు	లాట్	991–11–10 హుండీలకు.

* 15 వ నంబరు అయిటెము (దోమతెర) మద్రాసు. యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగులోని యీ ఆఫీసులోను, కాంపిల్ మూసులో గలదు. మిగతా అన్ని అయిటెములు మద్రాసు, మౌంట్‌రోడ్‌లోని ఆర్డినెన్సు క్లోదింగ్ ఫాక్టరీ వద్ద గలవు.

సూపర్ స్క్రయిబ్ రిఫరెన్సు	టెండరు నెం. RCM/3120/MA/8.
చేరవలసిన ఆఖరు తేది	24-5-1948 తేది సాయంత్రము 3 గంటలు.
టెండరు బహిరంగముగా తెరచుట	24-5-1948 తేది సాయంత్రము 4 గంటలు.
ఆఫరులు అంగీకారము కొరకు తెరచి యుంచబడు గడువు	23-6-1948.
ధరావతు సొమ్ము	టెండరు విలువలో 10% కు తగ్గని మొత్తమును ఇండియన్ బ్యాంకు లేదా రిజర్వు బ్యాంకు లేదా గవర్నమెంటు సెక్యూరిటీలో రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మదరాసు వారి పేర డిపాజిట్ చేసి, ఆ చలానా లేదా రశీదు టెండరుతో జతపర్చవలెను.

(A) టెండరు అంగీకరించినట్లు తెలిపిన రెండు రోజులలోగా పూర్తి మొత్తమును చెల్లించవలెను.

(B) సేల్ రిలీజ్ లెటర్సు యొక్క మూడుదినముల లోపలనే కొనిన అయిటములు తీసుకొని పోవలెను.

ఫారం Con. 117 లోని షరతులు, నిబంధనల ప్రకారము అమ్మకములు జరుగును. సదరు ఫారము అన్ని డిస్పోజల్ ఆఫీసులలోను చూడవచ్చును.

స్టోరుల మొత్తములు, టెండరుదారులకు ఇన్‌స్పెక్షన్సు, అమ్మకపు షరతులు వైగా వివరములతో ఖాళీ టెండరు ఫారములు నగదుగా గాని, మనియార్డరు ద్వారా గాని రెండు టెండరు ఫారముల సెట్టు 1-కి రు. 5/- చొప్పున చెల్లించి రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారినుండి పొందవచ్చును. లేదా పనిచేయు వేళలలో ఆఫీసునందు చూచుకొనవచ్చును. టెండరు రుసుము వాపసుచేయబడదు. టెండరు ఫారములు ట్రాన్సుఫరు చేయగూడదు.

స్టోరులను తనిఖీచేయుటకు అనుమతి పత్రములను యీ ఆఫీసుకు దరఖాస్తు చేసి బడయవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మదరాసు.

సరియైన అవకాశం ఇవ్వలేదు

వెంకట్రాజుగారి సమాధానం

చెన్నపట్నం, మే 16: శ్రీ మంతెన వెంకట్రాజుగారు రాష్ట్రకాంగ్రెస్ ప్రకటనపై ఈక్రింది సమాధానమిచ్చుచున్నారు:

ఓలేటి రెడ్డిగారి ప్రకటనలో నర్కోయిస కమిటీ మీటింగు ఎంతకాలం లేకుండా తీర్మానాలు చేసి 14 వేలకు॥ల లెక్కలు అంగీకరించిన ట్రాక్టారు. అది అబద్ధము. ఆరోజు విరాటిలో 8 మంది నర్కోయిస కమిటీ మెంబర్లు హాజరయినారు. మినిట్సు పుస్తకము ఎన్నికల సిబ్బంది కిచ్చినట్లు కమిటీ సభ్యులు వున్నందున కాగితాలు మీద సంతకములు చేయించుట జరుగుచున్నది. ఆ కాగితాలు మీద సంతకములు చేయించుట జరుగుచున్నది. మినిట్సు పుస్తకము ఎన్నికల సిబ్బందికి ఇచ్చినట్లు తీర్మానము పుస్తకము చేతికి వచ్చినప్పుడు అందులో ఒక కాపీ మినిట్సు పుస్తకంలో తిరిగి పుస్తకం చేతికి వచ్చినప్పుడు అందులో ఒక కాపీ మినిట్సు పుస్తకంలో తిరిగి పుస్తకం చేతికి వచ్చినప్పుడు అందులో ఒక కాపీ ఉన్నది. హాజరైన మెంబర్లు పెద్దిభొట్ల రామచంద్రరావుగారు, నుల్లపల్లి ఆదినారాయణ, కల్లూరి పీరయ్య, (జిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రెసిడెంటు) బాల్లపంక శేశ్వర్లు, బత్తుల రామదాసు, ఉల్లి పంక ట్రాయయ్యగార్లు వేళ్లు ఉదాహరణకు చెబుతున్నాను. అందులో అప్పటికి ఉన్న బాకీలు తీర్చుటకు అందరకు మైకు, కోటరీ మిషనువారి వద్ద ఉంచుకొనుటకు కొత్త డి. సి. సి. తో పై ఏర్పాట్లు జరిగిన తరువాత అసాధారణ రెండు ఇన్సుటకు ఒక ఉపసంఘమును గూడా వేసినారు.

రెండవ విషయం రాష్ట్రకమిటీవారు నియమించిన ఉపసంఘము వారు ఎటువంటి నేను హాజరు కాలేదని - ఇదీ అబద్ధమే. జనవరి 10 వ తేదీన నేను హాజరైతిని. బ్రహ్మయ్యగారు కోటయ్యరెడ్డి సూర్యనారాయణగారు ఉన్నారు. నా మీద, నేను జవాబు చెప్పవలసిన సర్దులు ఏవేవో చెప్పవలసినదని అడిగినారు. నేను ఇంకొక మీటింగులో తేల్చి మీకు చెప్పుదునని చెప్పినారు. తర్వాత నేను వచ్చినాను. ఆ మీటింగులో స్వల్పప్రశ్నలు మూడాలు కెక్కి కాలిటీలు చూడకుండా కేసులు అన్యాక్రాంతము చేసినప్రశ్నలు ఉంటేనే నాకు తెలియపరచవలెనని తీర్మానము చేసినట్లు బ్రహ్మయ్యగారు చెప్పిరి. దర్శిలా నేను కోటయ్యరెడ్డి సూర్యనారాయణగారికి లాడ నాతో చెప్పిన ప్రకారం ఇంతవరకు నేను ఏ ఏ వర్గులకు సంజాయిషీ కాప్పవలెనో పంపలేదు. వెంటనే పంపించవలసినదని గూడా వ్రాసితిని. మళ్లీ నాకు తెలియజెప్పకుండానే ఆ కమిటీలో సరకు మద్దతు లేకుండా ఇద్దరే (బోరంకూడా లేకుండా) రికార్డు ఇచ్చినట్లు తెలిసినది. ఇది చెల్లనేరదు. రాజకీయ శత్రుత్వమువల్ల శిక్షణచర్య తీసుకొనలేదని ఓలిరెడ్డిగారు చెప్పుచున్నారు. రాజకీయ శత్రుత్వముపైనే చేశారనుటకు మాకు చాలా ఆధారములు ఉన్నవి. జిల్లాకాంగ్రెసు కమిటీ సుమారు ఒకరు కార్యదర్శిగారికి వ్రాసిన ఉత్తరము మాదగ్గర ఉన్నది. అందులో మా లెక్కల పుస్తకములన్నీ శ్రీ చేతన్ కొండా వెంకటప్పయ్య పంతులుగారి వద్ద ఉన్నట్లు అక్కడనుంచి తీసుకరచ్చి లక్ష్మీనారాయణగారి కిస్తామన్నట్లు వ్రాసియున్నది.

బయట ప్రచారముగూడా వారంతా కలిసి ఏదోవిధముగా నన్ను బయటకు పంపుటే ప్రధానముగా నన్నట్లు చెప్పుచుండెడివారు.

సూచన! ఓలిరెడ్డిగారు దయచేసి ఎంతో సహాయపడినట్లు. పొయికున్నారు. నాకు సంబంధములేని, నేనుజైయిల్లో ఉండగా, బయట ఎవరో వ్రాసిన లెక్కలు పొచ్చగులేనిని నా లెక్కలోకలిపి, ఆడిట్ చేయించి ఆలాట్లుఅన్నీ నాకు అంటగట్టి దయతలచారంటే ఆ దయ ఎల్లాంటిదో తెలుస్తూనే ఉన్నది.

ఒక్క విషయము మొత్తం జిల్లాకాంగ్రెసు ఆదాయము 20 వేలు. 20 వేలు అన్యాక్రాంతం చేశారనడం ఏమి సబబో ప్రజలే ఆలోచించుకొనవచ్చు. 15 వేలయా అన్యాక్రాంతంచేసి ఆ పుస్తకాలు వారిచేతికిచ్చే దర్జాన్ని శత్రువులనిలిచి కోట స్వాధీనంచేసినట్లే యెన్నుకోవలసి ఉన్నది. 20 సం॥ల్లో రాజకీయాల్లో రంగా గారికి, వారి అనుచరులకు వారు కమ్యూనిస్టులుగను, సోషలిస్టులుగను ఉన్నప్పుడు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ కమిటీలలో వారి ఆధ్యక్షులు పీఠి పోవు రోజులలో వ్యక్తి సత్యాగ్రహములోను యితర సమయములో కాంగ్రెసుకు వారుచేయు వ్యతిరేక ప్రచారము పెదుర్కొనుటలోను నేను ప్రశాంతముగా నిలచి ఉన్న కారణముచేత విరోధభావము పూని పగతీర్చుకొనుటకే ఊహని చేసినది నేను బుజువు చెయ్యగలరు. లేకుంటే, దుబారాగా వాడినడబ్బు ఏదన్నా ఉంటే ఇస్తానంటే శిక్షణచర్య తీసుకోవలసిన అవసరం ఏమున్నదో నాకు అర్థం అవటంలేదు. ఇప్పటికైనా వారి రాష్ట్రకాంగ్రెసు కమిటీ లెక్కలు, వారి జిల్లాకాంగ్రెసు కమిటీలెక్కలు ఒక మధ్యవర్తి సంఘానికి ఇచ్చి రిపోర్టు తయారు చేయిస్తే తెలిసిపోతుంది కీర్తిపరు. రైతు కాంగ్రెసు పేరిట పుస్తకాల ప్రకటన కొరకు పత్రిక ప్రచురణకు ఎన్నున్నాయి, ఎక్కడెక్కడ వసూలుచేశారో, ఎంతెంత వెలవు చేశారో, ఇంతవరకూ పూర్తిగా లెక్కలు చెప్పలేదు. ఇంతే కుండా జిల్లాలో అనేక ఉద్యమాలు జరిగినవి. అనేకమంది కాంగ్రెసు కమిటీల్లో ఉన్నారు. ఎవరూ ఏ లెక్కలు ప్రకటించిన్నంద లేదు. నేనొక్కడినే జిల్లా రాష్ట్ర సంఘాల్లోనూ కృష్ణా సత్యాగ్రహములోను లెక్కలు క్రమముగా పెట్టి, అక్కౌంట్లను ఆడిట్ చేయించి క్రమమని ప్రకటించుచున్నాను. పది సంవత్సరాలు క్రమముగా లెక్కలు ఆడిట్ చేయబడి ప్రకటింపబడినప్పుడు ఈ రెండు సంవత్సరాల్లో ఇంత మిగతాలెక్కలు ఏమీ లేకపోవని దుష్ప్రచారంచేసి ప్రజలకళ్లలో దుమ్ముకొట్టలేరు.

ఓలిరెడ్డిగారి పామర్త్యాన్ని ప్రతిభను గూర్చి ఆంధ్ర దేశానికంతా తెలుసు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చెబుతూ, సత్యకారచయిలిలపై నిందలు వేయుటం గూడా ప్రజలకు తెలుసు. నా॥ సర్దార్ వల్లభ్ భాయి గారిపై తీర్మానంచేసి, పిర్యాదు చెయ్యలేదని పత్రికలవారిని దుయ్యబట్టిన విషయం ప్రజలకు జ్ఞప్తి తెచ్చుచున్నాను. తన చేతి పిటర్ జాబితాలో లేకున్నవారు ఇతరుల పేరుతో తిను జిల్లాబోర్డు మెంబరై, అది బయటపడిన తరువాతనే గవర్నమెంటు తిరస్కరించి రానున్న ఇబ్బందిని అప్పటి మంత్రి గోపాలరెడ్డిగారిద్వారా తప్పించుకొన్న సంగతి ప్రజలకు బయట పెట్టుచున్నాను. నిజాయతీగా, ధర్మబద్ధంగా నడవ్వుతున్న నంగనాచి మాటలు ప్రజలకు వారి పూర్వపు నడవడిని బట్టి భాగా అర్థంగాక పోవు.

కరాచీలో మహమ్మద్ హబిబుల్లా మృతి

మద్రాసు, మే 16: ఇక్కడలో పై ప్రాయి కార్యవర్గసభ్యుడుగా పనిచేసిన సర్ మహమ్మద్ హబిబుల్లాగారు గత రాత్రి మరణించినట్లు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి గౌరవ్యా ఆలీగారికి వచ్చినతంతివార్త తెలియజేయుచున్నది. దక్షిణాఫ్రికాలో ఇండియా ప్రభుత్వపు ఏజెంటుగా, తిరువాన్కూరు దివానుగా కూడా సర్ హబిబుల్లాగారు పనిచేసియుండిరి. ఒకప్పుడు మీరు మద్రాస్ ప్రభుత్వ రెవన్యూ మెంబరుగా పనిచేసిరి.

మద్రాసు రేడియో

బుధవారం, మే 19.

మద్రాసు 2 (41.32 మీటర్లు)

ఉ॥ 7.0 స్వాగతం. 7.10 తెలుగులో వార్తలు. 7.20 రికార్డులు. 7.30 టి. లక్ష్మీనారాయణశాస్త్రి వీణ 8.10 ఇంగ్లీషులో వార్తలు. 8.15 రికార్డులు. 8.30 జయ, భాగ్యం 9.0 ముగింపు.

మ॥ 12.30 చల్లపల్లి పంచనదీశ్వర శాస్త్రి ఫిడేలు 1.0 తెలుగు కార్యక్రమం. 1.30 ఇంగ్లీషులో వార్తలు. 1.40 రికార్డులు. 2.0 గోటువాద్యం. 2.5 తెలుగులో వార్తలు. 2.15 ఆర్. రాజగోపాలన్ 2.45 రికార్డులు 3.0 ముగింపు.

సా॥ 4.0 స్త్రీలకు (ఇంగ్లీషు) 4.30 రికార్డులు 5.0 ముగింపు.

సా॥ 5.30 ఏ. లక్ష్మీధరసు సితార్ 6.0 ఇంగ్లీషులో వార్తలు. 6.10 స్థానిక ప్రకటనలు. 6.20 మళయాళంలో వార్తలు 6.30 గ్రామసులకు 7.45 తెలుగులో వార్తలు, 7.50 యంత్ర సమ్మేళనం. 7.45 తమిళ ప్రసంగం 8.0 అన్నీ కీర్తనలు రజనీగారి తెలుగు నాటిక, 8.30 నాగర్కోయల్ యస్. గణేశన్ త్యాగరాజ కృతులు. 9.0 ఇంగ్లీషులో వార్తలు 9.15 వాణిజ్య పారిశ్రామిక స్వాతంత్ర్యం, ప్రభుత్వ నిర్బంధం—సామి వెంకటాచలం శెట్టిగారి ఇంగ్లీషు ప్రసంగం. 9.30 రికార్డులు (మద్రాసులో బి. బి.. సి వార్తలు) 9.40 మురళి, క్లారినెట్, ముఖ వీణ, 10.0 రికార్డులు, 10.30 ముగింపు.

ఇతర కేంద్రాలు

ఢిల్లీ (338.6 మీటర్లు) సా. 6.22, రాత్రి 10.20 జలతరంగ్, ఫిడేలు, రాత్రి 10.30 బి. టి. తిలక్.

బొంబాయి (244 మీటర్లు) ఉ. 8.30 గంగూబాయి హనగల్ మ. 12.0 రసతరంగ. సా. 5.15, రాత్రి 10.0 ఏ. డి. బోల్సే రాత్రి 10.30 వి. బి. జోరన్.

కలకత్తా (370.4 మీటర్లు) మ. 2.30, రాత్రి 9.15 రవీంద్ర సంగీతం. రాత్రి 8.0 అతుల్‌ప్రసాద్ గీతాలు. రాత్రి 10.0, 10.45 అంజలి ముఖర్జీ.

లక్నో (213.5 మీటర్లు) రాత్రి 8.15 గ్రహజ్యోతి, మానవ సేవకుడు—గాంధీ మహాత్ముడు. సుచేతా కృపలానీ ఇంగ్లీషు ప్రసంగం. ఉ. 8.0, 9.0, సా. 6.15, రాత్రి 8.30, 10.25 యస్. కె. చౌబే. ఉ. 8.30, సా. 5.35, రాత్రి 8.0, 10.10 శేషాఘోష్.

పాట్నా (255.3 మీటర్లు) ఉ. 8.40 రాగమాలిక-సీతారాం దంజేకర్, మ. 12.30 పుష్పవాటిక. రాత్రి 8.0 మూడు దృశ్యాలు రాత్రి 9.30 సంగీత సుమమ—ప్రేమ గంగూలీ, సీతారాం దంజేకర్.

సభల - సమావేశాల

ఆంధ్రరాష్ట్ర రక్షకవిద్యార్థి సంఘపు మహాసభ యీ నెల 28 న విజయవాడలో జరుగును.

భూపాలరాష్ట్ర ప్రజా పరిషత్ ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం యీ నెల 20 న విజయవాడలో జరుగును.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము యీ నెల 20 న మచిలీపట్నం, జిల్లా కాంగ్రెస్ కార్యాలయములో జరగును.

ఆంధ్రరాష్ట్ర విశ్వకళాపరిషత్ మహాసభలు యీ నెల 22, 23 తేదీలలో విజయవాడలో జరుగును.

రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గ సమావేశం

విజయవాడ, మే 14: చెన్నరాష్ట్ర శాసనసభలోని విపక్ష - కూర్చునోబారి కార్మికనియోజకవర్గం ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిని నియమించుటకుగాను రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసమావేశం 23 తేది పనలు గం 10-30 లకు, హోలంలో జరుగునని, సభ్యులు మరియు సభ్యులు హాజరుకావలెనని రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి వ్రాయుచున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, మే 15:

వేరుసెనగ : (153 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెక్షికో (సెల్సుటాక్సుతోసహా) బజారు రు. 148-0-0 143-8-0 ఆఫీసువద్ద రు.

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సేల్సుటాక్సుతో సహా) రు. 310 312 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది మొదటిరకం రు. 352-0-0

టెంకాయనూనె (39 పౌను గల డబ్బా) రు. 25-4-9

బంగారు-నండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు 75-8-0 పెట్లా బంగారు తులం 117-12-0 మూసబంగారు 116-4-0. కీయకాండి తులం 100-8 (రెడి) 177-8-0 తులం నండి 1-13-0.

పంచదార

2 అందరు " అరినగర్ " రు. 106-8-9

"మూబా"(100 పౌ॥గల ఒకమూట 47-5-0

సూపర్‌ఫైన్ రు. 106-4-9

"మెంతిహరి" 106-2-9

అమ్మకము

మేము పాంటూన్ "చార్జా డ్రెరిక్" విప్పి వేయుచున్నాము. బాయిలర్లు, స్టీం యింజనులు, 3/8", ½" మందము M. S. ప్లేట్లు, గర్డర్లు, ఆంగిల్సు, చానల్సు, ఇతర అన్ని రకముల కట్టడపు సామానులు దొరకును. మిగతా వివరములకు దిగువవారిని కలుసుకొనండి.

The United Agricultural Implements Manufacturing Co.,
23, Old Slaughter House Road,
Royapuram, Madras.

అమ్మకము

పేరొందిన సోడాడిసెల్ యంజనులు 10/15 హెచ్ పి మద్రాసులో వెంటనే దెలపరికి సిద్ధముగా నున్నవి. విచరించుడు పోస్టు బాక్సు నెం. 652, మద్రాసు

ASTROLOGY :

WHY GROPING IN THE DARK - when prof D Bir the great astrologer of Calcutta is back again at your service. Have your problems about Health, Marriage, Service, bright and dark days for business etc. etc. solved through him One year reading detailed Rs 7/- replies to 5 questions Rs.3/-.

Send date and time of birth or time of writing the letter,

Prof D BIR, Palmist and Astrologer.
3, Mangoe l ane, Calcutta.

బెంగాల్ నాగపూర్ రైల్వే

యూరోపియన్ స్టయిల్ ఫలహార గదులలోను 2 అవ, 1 డౌన్ బొంబే మెయిల్సు 4 అవ, 3 డౌన్ మద్రాసు మెయిల్సు డైనింగ్ కార్లలోను, ఇండియన్ స్టయిల్ భోజనము.

ప్రయాణీకులకు సౌకర్యార్థమై యూరోపియన్ స్టయిల్ ఫలహార గదులలోను, 2 అవ, 1 డౌన్ బొంబే మెయిల్సు, 4 అవ, 3 డౌన్ మద్రాసు మెయిల్సుకు డైనింగు కార్లలోను, యూరోపియన్ స్టయిల్ భోజనముతో పాటు ఇండియన్ స్టయిలులో శాకాహారులకు మాంసాహారులకు, భోజనము పెట్టబడును. రైయిను గాడ్డు గాని, డైనింగ్ కారు మేనే బడుగు గాని, ముందుగా తెలియపరచుట అవసరము.

Dy. General Manager (Food)

శోభనాచల పిక్చర్సువారి

మదాలస

ది 29-5-48 న

ఈ కేంద్రములలో ఒకేసారి విడుదల

బెజవాడ	...	లక్ష్మి
రాజమండ్రి	...	జయ
కాకినాడ	...	మెజస్టిక్
విశాఖపట్టణం	...	పూర్ణా
విజయనగరం	...	పూర్ణా
గుంటూరు	...	న్యూ సిటి
ఏలూరు	...	గోపాలకృష్ణ
బందరు	...	బృందావన
తెనాలి	...	సత్యనారాయణ
కర్నూలు	...	చాంద్

ఆంధ్రా & రాయలసీమ:-పూర్ణా పిక్చర్సు, బెజవాడ, గుంటకల్లు.

వైజాగ్:-దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు.

మైసూరు:-ప్రభు పిక్చర్సు, బెంగుళూరు.

వివరములకు:

శోభనాచల పిక్చర్సు, మదరాసు 18.

మీరు, మీ ఆశ్రితులు, రేపటి సంశయాస్పద సంఘటనల నుండి సంపూర్ణమైన రక్షణ పొందుటకు మీ ప్రస్తుత రాబడుల నుపయోగించండి. జీవిత భీమాలోని శ్రేష్ఠతకు "ఓరియంటల్" ప్రసిద్ధమైన దగుటచేత, భారతదేశమున అంతటి పెద్ద బలిష్టమైన, జీవితభీమా కంపెనీలో ఒక పట్టా కలిగియుండుటకు మీరు గర్వింతురు.

అమలులోవున్న మొత్తపు భీమాలు రు. 1,59,13,00,000 పైగా
నిధులు .... రు. 44,55,00,000 పైగా

వ్యక్తుల అవసరముల కనుగుణమగు ఆకర్షణీయమగు స్కీములు మీవద్ద గలవు. మీ అవసరములకు తగిన పట్టాను గురించి మేము సలహా యివ్వగలము.

వివరముల కొరకు వ్రాయండి : బ్రాంచి సెక్రటరి,

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం., లి.
(1874 లో ఇండియాలో స్థాపితము.)
"ఓరియంటల్ బిల్డింగ్సు," ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.
లేదా బ్రాంచి సెక్రటరి, మెయిన్‌రోడ్, విశాఖపట్టణము.
ఇండియా అంతటా ఏజంట్లుగలరు. హెడ్డాఫీసు బొంబాయి.

భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్క రూపాయి ఇంకా ఇతరులవి నవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలో దొరుకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

వి భూ తి తా యె త్తు

వ్యాధిగ్రస్థులకు దీర్ఘాయువు ఆరోగ్యము కలిగించు పరప్రసాదము వెల 10-8-0 మాత్రమే. 1-5, ప్రశ్నలకు సరియైన అదృష్టవంతమైన జవాబుల నిచ్చుటకు మరి 3 మాత్రమే. జాతకము నకు లేఖ ప్రశ్నలు వ్రాయుకాలము తెలియజేయవలెను

PROF SREE RAMAMURTHY CH
Spiritualist, Astrologer and Life Specialist
55 Venkatachala mudali Street
ROYAPETTAH, MADRAS 14

1948 లో మీ భవిష్యత్తు

మీ పోస్టుకార్డుమీద, ఎవైనా ఒక పుష్పమేమి, మీ నివాసమా వ్రాసినంతే చాలు 1-4-0 ఫార్టికి ఉపాలా బిచ్చు అవసరం. రానున్న 12 నెలలలో మీ భవిష్యత్ స్థితిని గురించి పరిపూర్ణ తెలియజేస్తాము. వాటిలో వ్యవహారంలో లాభపడతారు, ఉద్యోగంలో అభివృద్ధి, బదిలీ, జననం, వివాహం, ఆనందం, వ్యాధులు, మున్నగువి మీరు ఆశించుచుండు ఆంతేకాక, దుష్టగ్రహబాధలనుండి తప్పించుకునే పద్ధతులు కూడా మీకు సూచింపబడుతాయి ఒక్కసారి మీరు వ్రాసి చూస్తే, మా జ్యోస్యం ఎంత నిష్టమైనదో మీకు నమ్మకం కలుగుతుంది.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
Pt DEV DUTT SHASTRI, Raj Jyotish,
(A P) Katta-put (E. P)

డబ్బు యిచ్చికొనేప్పుడు

గురువాన్ని పూజయిచ్చి యిమ్మనమనండి. వర్తకులనైనా వైద్యులనైనాను.

అట్లాంటి ఫారాలుఆగేవి. జె.డబ్ల్యు. డిపోవారి గ్రైప్ టానిక్. పిల్లల సర్వవ్యాధి నివారణము నకు నిరోధమునకు, నిజబలకరమునకు, అద్వితీయగుణము 1-4½-8 పౌన్సులగల మూడు సైజుల పేకింగులలో అన్నిచోట్లా విక్రయించెదరు వర్తకుల వారుకు.

ఏజంట్సు: వి.యస్. నారాయణశాస్త్రి, హెడ్డాఫీసు కాకినాడ.

ధనకామేశ్వరి తైలం

ఇది మేహములు, నిత్యాక్షత నిస్సర్తువ, కుక్షి నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని ఖండించి, మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డిస్టిలు చాలును. 20 తులముల దర్శిరు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ.
ఆయుర్వేదసమాజం, పెరిదేవి. (నెల్లూరుజిల్లా)
బ్రాంచి : 7, సీను మెదలియారి. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras